ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

ఆర్యవైశ్య జిల్లా నాయకుల డిమాండ్

మేయర్ లేదా డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలి

లేదంటే ఆర్యవైశ్యులు ఐక్యంగా అన్ని పార్టీలను ఓడిస్తాం



అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):
ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని ఆర్యవైశ్య జిల్లా నాయకుల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పదవుల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశాలు కల్పించాలనే అంశాలపై అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు తిరువీధుల జగదీష్‌కుమార్, సత్రసాల మంజునాథ్ ఉపాధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ వాసవీ సేవాదళ్ అధ్యక్షుడు దూపకుంట్ల శబరి వరప్రసాద్, శ్రేష్ఠ గౌరవ అధ్యక్షుడు సిరిగుప్ప వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు తలుపుల సురేంద్రనాథ్‌గుప్త, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర జనాభాలో సుమారు 8 శాతం ఉన్న ఆర్యవైశ్యులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని పాతవూరు ఆర్యవైశ్య భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయి నాయకులు, ప్రతినిధులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

సేవలను గుర్తించి రాజకీయ అవకాశాలు కల్పించాలి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో సంఖ్యాబలం ఉన్నప్పటికీ తమ సామాజిక వర్గానికి ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం దక్కడం లేదని నాయకులు అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆర్యవైశ్యులకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అనంతపురం నగర పాలక సంస్థలో మేయర్ లేదా డిప్యూటీ మేయర్ పదవిని ఆర్యవైశ్యులకు కేటాయించాలని సమావేశం వేదికగా కోరారు. అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యుల సామాజిక, ఆర్థిక, సేవలను గుర్తించి రాజకీయ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా ఆర్యవైశ్య సంఘాలు, సేవా సంస్థలు నిరంతరం సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. పేదలకు సహాయం, వైద్య సేవలు, రక్తదానం, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహకారం వంటి అనేక కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుంటున్నారని తెలిపారు. సమాజం కోసం పనిచేస్తున్న తమ సేవలను రాజకీయ వ్యవస్థ కూడా గుర్తించాలని కోరారు. దేశ చరిత్రలోనూ ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముఖులు కీలక పాత్ర పోషించారని నాయకులు గుర్తుచేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి ప్రముఖుల సేవలను ప్రస్తావించారు. సమాజం, దేశం కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తించిన వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రస్తుతం కూడా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నామని తెలిపారు.

సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది

ఆర్యవైశ్యుల సమస్యలు, హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని ఆర్యవైశ్యులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక, రాజకీయ అంశాలపై చైతన్యం కల్పించాలని, యువత రాజకీయ, సామాజిక రంగాల్లో చురుకైన పాత్ర పోషించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో జిల్లావ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జయవరం అశ్వర్థ రంగయ్య శ్రేష్ఠ, అదనపు కార్యదర్శులు టంగుటూరి నాగభూషణ, వంకధార రాజ, ఉపాధ్యక్షులు మంచికంటి నాగమోహన్, పాలాది మల్లికార్జున, కృష్ణం రఘు, సత్రసాల మంజునాథ్, కలవాల సతీష్, శ్రేష్ఠ కోశాధికారి రేపాకుల వెంకటసుబ్బయ్య, కార్యదర్శి తాటి మధు, పొలిటికల్ చైర్మన్ మేడం వెంకటేశ్వర్లు, పొలిటికల్ వైస్ చైర్మన్ కొట్రా నాగశంకరయ్యతో పాటు పలువురు సంఘ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



మండల ప్రత్యేక అధికారిగా లలితమ్మ



శింగనమల సంక్షేమం, సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):
మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో శింగనమల మండలానికి ప్రత్యేక అధికారిని నియమించారు. ఈ మేరకు సీడీపీఓ చల్లా లలితమ్మ శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.గురువారంతో మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగిసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శింగనమల మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా లలితమ్మను నియమించగా, ఆమె శుక్రవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్‌తో పాటు వివిధ గ్రామాల పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది లలితమ్మకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్ పరిధిలో పరిపాలనా వ్యవహారాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా కొనసాగేలా సమన్వయంతో పనిచేస్తామని అధికారులు తెలిపారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి

- జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్



పాణ్యం ప్రతినిధి సెప్టెంబర్ 25, (ప్రజా రిపబ్లిక్ న్యూస్), స్థానిక మండలంలోని గోరుకల్ రిజర్వాయర్‌ను సందర్శించిన ఎస్పీ సునీల్ షోరాన్ రిజర్వాయర్ గేట్లు తెరుచుకోవడం వల్ల జరిగిన ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను, గేట్ల నిర్వహణ విధానం, నీటి నిల్వల పరిస్థితి తదితర అంశాలపై ఎస్ఆర్బిసి ఏఈలు మరియు సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అలాగే, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు మరియు భద్రతా చర్యలపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.ఎస్పీ వెంట పాణ్యం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల ఇన్‌స్పెక్టర్ ఈశ్వరయ్య పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ,మరియు ఎస్ఆర్బిసి ఏఈ లు మనోజ్, శిరీష, జయచంద్ర , ఉన్నారు.

మాట తప్పితే..నిరవధిక సమ్మె చేపడతాం

ప్రభుత్వానికి కాంట్రాక్టు వైద్య ఉద్యోగుల హెచ్చరిక

అనంతపురంలో రాయలసీమ జోన్4 గర్జన

వందలాదిగా తరలివచ్చిన ఉద్యోగులు



అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):
తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే అక్టోబర్ 3 తర్వాత విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేపడతామని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు హెచ్చరించారు. కాంట్రాక్టు నర్సులు, పారామెడికల్, ఫార్మసీ, ల్యాబ్ అసిస్టెంట్లు, టెక్నీషియన్ల సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం అనంతపురంలో రాయలసీమ జోన్4 వైద్య ఉద్యోగుల గర్జన, మహాసభ నిర్వహించారు.సప్తగిరి సర్కిల్ నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ తెలుగు తల్లి విగ్రహం మీదుగా సాగింది. ఉమ్మడి రాయలసీమ జిల్లాల నుంచి వందలాది మంది కాంట్రాక్టు ఉద్యోగులు తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం యాదవ్ భవన్‌లో మహాసభ నిర్వహించి తమ డిమాండ్లపై భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు నర్సులు, పారామెడికల్, ఫార్మసీ, ల్యాబ్ అసిస్టెంట్లు వేర్వేరుగా పోరాటాలు చేశారని, ప్రస్తుతం సుమారు 15 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఏకతాటిపైకి వచ్చి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడ్డారని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం చర్చలకు పిలిచి కొన్ని నాన్‌ఫైనాన్షియల్ అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని, మిగిలిన ఆర్థికపరమైన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని చెప్పిందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు వంద శాతం గ్రాస్ వేతనం చెల్లించాలని, వేతనాల్లో ఉన్న తారతమ్యాలను తొలగించాలని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు.

కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

ఏపీ గవర్నమెంట్ కాంట్రాక్టు నర్సెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు వంద శాతం గ్రాస్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో మరణించిన కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈపీఎఫ్, పరస్పర బదిలీలు తదితర సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 3లోగా రెగ్యులరైజేషన్‌పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తే సమ్మె విరమించుకుంటామని, లేకపోతే నిరవధిక సమ్మె చేపడతామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఏపీ ఎంఎల్‌టీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు మాధవ్, ఏపీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు శరత్, జేఏసీ కోచైర్మన్ వెంకట్, ఏపీజీసీఎన్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు సుమన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద్, ప్రశాంతి, లావణ్య, సుజేంద్ర, చాందిని, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్, వలీ మహేష్‌తో పాటు కాంట్రాక్టు నర్సులు, ఎక్స్‌రే, ఓటీ, ఈసీజీ టెక్నీషియన్లు పాల్గొన్నారు.



పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్యమే ప్రధానం

మెడికల్ అధికారి అప్రోజ్ జహన్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు



చిప్పగిరి, సెప్టెంబర్, 25, (రిపబ్లిక్ న్యూస్)
పిల్లల భవిష్యత్తుకు ఆరోగ్యమే ప్రధానమని మెడికల్ అధికారి అప్రోజ్ జహన్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు, శుక్రవారం కేజీబీవీ స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నివారణ మరియు హ్యాండ్ వాషింగ్ పై అవగాహన కల్పించారు, మాట్లాడుతూ నులిపురుగుల పిల్లల పేగుల్లో పెరిగే పరాన జీవులు అని, ఇవి అపరిశుభ్రమైన చేతులు కలుషితమైన ఆహారం నీటి ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయని, మనం ఇచ్చే ఆహారాన్ని పిల్లల శరీరం గ్రహించకుండా ఈ పురుగులు అడ్డుకుంటాయని, తద్వారా రక్తహీనతకు దారితీస్తాయని, మానసిక ఎదుగుదలకు ఆటంకంగా మారుతాయని, కడుపునొప్పి వికారం కలగజేస్తాయని ఆహారం సహించదని, ఆకలి ఉండదని, నీరసంగా ఉంటుందని, పిల్లల కడుపులో కొక్కి నూలి, బద్దె గుండ్రని పురుగులు, రక్తాన్ని పీల్చేస్తాయి అని, వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందని, వాంతులు బలంలో రక్తం అతిసారం వంటి సమస్యలు తలెత్తుతాయని, అలాగే హ్యాండ్ వాష్ శుభ్రమైన నీటితో తగినంత సభను చేతికి రాసుకొని బాగా రుద్దాలని, వేళ్ళ మధ్య భాగాలు గొల్ల కింద భాగాలు కనీసం 20 సెకండ్ల పాటు బాగా రుద్దాలని, శుభ్రమైన టవల్ లేదా గాలిలో చేతులను ఆరబెట్టుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే చంద్రకళ, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశా వర్కర్లు, టీచర్స్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



గుత్తి సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బేతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం బాసినేపల్లి గ్రామంలో బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైద్యాధికారి డాక్టర్ కె. ప్రవీణ్‌కుమార్, దేవేంద్ర నాయక్ పాల్గొని పిల్లలకు మాత్రలు వేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఏడాది నుంచి 19 ఏళ్లలోపు బాలబాలికలు, కిశోరులకు ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తున్నట్లు తెలిపారు. మూడేళ్లలోపు పిల్లలకు ఇంటివద్ద, ఆరేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో, 19 ఏళ్లలోపు విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మాత్రలు వేయనున్నట్లు చెప్పారు. నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లాజరస్, కె.సి. రెడ్డమ్మ, ఆశా కార్యకర్త ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

45 రోజుల చికిత్సతో స్పృహలోకి వచ్చిన యువతి

కర్నూలు జిజిహెచ్ లో మల్టీడిసిప్లినరీ వైద్య బృందం సమన్వయంతో విజయవంతమైన చికిత్స



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)
బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై శస్త్రచికిత్స అనంతరం స్పృహలేని స్థితిలో ఉన్న 18 ఏళ్ల యువతికి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్) వైద్యులు అందించిన సమగ్ర చికిత్స ఫలించింది. సుమారు 45 రోజుల పాటు వివిధ విభాగాల వైద్య బృందాల సమన్వయంతో అందించిన చికిత్సతో యువతి తిరిగి స్పృహలోకి రావడంతో వైద్యులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.గార్లేయపురానికి చెందిన కలీల్ బాషా కుమార్తె రేష్మ జూలై 15న బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై శస్త్రచికిత్స అనంతరం కర్నూలు జిజిహెచ్ కు చేరుకున్నారు. అనంతరం ఎంఎస్-5 విభాగంలో ప్రొఫెసర్ డా. మాధవి శ్యామల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించారు. రోగిని ఆర్ఐసీయూలో నిరంతరం పర్యవేక్షిస్తూ, వివిధ వైద్య విభాగాల నిపుణుల సమన్వయంతో మల్టీడిసిప్లినరీ విధానంలో చికిత్స అందించారు.సర్జరీ విభాగానికి చెందిన డా. మాధవి శ్యామల, డా. చంద్రారెడ్డి, డా. కార్తీక్, అనస్థీషియా విభాగానికి చెందిన డా. శివ నాయక్, డా. మురళి ప్రభాకర్‌తో పాటు న్యూరాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల వైద్య బృందాలు చికిత్సలో భాగస్వామ్యమయ్యాయి.ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరులు (ఎంఎస్, ఆర్థోపెడిక్స్) పర్యవేక్షణలో రోగికి అవసరమైన వైద్య సేవలు, మందులు నిరంతరాయంగా అందేలా చర్యలు చేపట్టారు. చికిత్సలో భాగంగా ఆల్బుమిన్, సెలమైన్ తదితర ఖరీదైన మందులను సైతం అవసరానికి అనుగుణంగా అందించారు.
సుమారు 45 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం రేష్మలో ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడి స్పృహ తిరిగి వచ్చింది. వైద్యుల సూచనల మేరకు సెప్టెంబర్ 15న ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. తదుపరి వైద్య పరీక్షలు, ఆరోగ్య పరిస్థితి సమీక్ష కోసం శుక్రవారం ఆమెను కుటుంబ సభ్యులు తిరిగి ఆసుపత్రికి తీసుకురాగా, వైద్యులు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన చికిత్సను కొనసాగిస్తూ, వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడడంతో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.
క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న యువతికి వివిధ విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించి స్పృహలోకి తీసుకురావడం జిజిహెచ్ లో వైద్య సేవల సమన్వయానికి నిదర్శనంగా నిలిచింది.

ఇళ్ల స్థలాలు పరిశీలించిన రెవెన్యూ అధికారులు



బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 25 ,(రిపబ్లిక్ న్యూస్):- బండి ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గతంలో ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన స్థలాలను పరిశీలించారు. శుక్రవారం తహసిల్దార్ పద్మావతమ్మ, డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు,మండల సర్వేయర్ తో కలిసి మండలంలోని భోజనం, పరమటూరు, పెద్దదేవలాపురం, ఊర్నపాడు, జిసి పాలెం, నారాయణపురం, సంత జుటూరు గ్రామాల్లో ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. గతంలో ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల్లో ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు పంపిణీ చేయగా వాటిలో ఏమైనా ఖాళీగా ఉన్నాయా? అనే కోణంలో అధికారులు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నాగేశ్వరరావు,ఈశ్వర్, కృష్ణ విలేజ్ సర్వేయర్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

కరువు పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి



గుత్తి సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్) రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ముఖ్యమంత్రి అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక నిధులు కోరాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి. జగదీష్ డిమాండ్ చేశారు. గుత్తి ఆర్ఎంబీ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతపురం జిల్లాలో కరువు కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతులకు సహాయ, ఉపశమన చర్యలు ప్రకటించాలని కోరారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో కడపలో జరిగే సీపీఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 29న కడపలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో నెలకొన్న కరువు, ప్రజా సమస్యలపై ప్లీనరీలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. అలాగే గుత్తిగుంతకల్లు జాతీయ రహదారి67 పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రమేష్‌బాబు, రామదాసు, రాజు యాదవ్, నజీర్, వెంకటరాముడు, మధుసూదన్, టీఎం బాషా, రామకృష్ణ, బెస్త శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లకు ఐఎఫ్‌టీయూ మద్దతు

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ -సమాన పనికి సమాన వేతనం

100 శాతం ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి



అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):
ఆరోగ్యశాఖలో ఏళ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వైద్య కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సప్తగిరి సర్కిల్ నుంచి మొదలైన ర్యాలీ రుద్రంపేటలోని యాదవ కళ్యాణ మండపం వరకు కొనసాగింది. సభకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జేఏసీ చైర్మన్ కోటేశ్వరరావు, జేఏసీ కన్వీనర్ అజయ్‌కుమార్, అనంతపురం జిల్లా జేఏసీ కన్వీనర్ శరత్‌బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టీయూ) నాయకులు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వైద్య ఉద్యోగుల ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం మాట్లాడుతూ ఆరోగ్యశాఖలో ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ విధులు నిర్వహించారని గుర్తుచేశారు.అయితే ఇంతకాలం సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాలతో పాటు భవిష్యత్తుపై భరోసా లేకపోవడం ఆందోళనకరమన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 100 శాతం ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు డీఏ, హెచ్‌ఆర్ఏ, ఇంక్రిమెంట్లతో కూడిన సౌకర్యాలను అమలు చేయాలని కోరారు.డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు వారి పోరాటానికి ఐఎఫ్‌టీయూ అండగా ఉంటుందని అనంతపురం టౌన్ కార్యదర్శి ఎర్రిస్వామి, టౌన్ కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకుడు రఘు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని వినతి



గుంతకల్ సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)
వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు వీఆర్ఏలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం ద్వారా వినతిపత్రాన్ని సమర్పించారు.

వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటికి పరిష్కారం చూపాలని వారు కోరారు. తమ డిమాండ్లను అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌తో పాటు గుత్తి, పామిడి, పెద్దవడుగూరు, యాడికి ప్రాంతాలకు చెందిన వీఆర్ఏలు హరిబాబు, సుధాకర్, నారాయణస్వామి, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్య ఎలక్ట్రానిక్స్ షోరూమ్ ప్రారంభం



గుత్తి సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)
పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సత్య ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌ను గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సందర్శించారు. యాజమాన్యం ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.

షోరూమ్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలను ఎమ్మెల్యే పరిశీలించారు. నాణ్యమైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ టీవీలు, ఏసీలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఒకే చోట అందుబాటులోకి రావడం గుత్తి ప్రజలకు ఉపయోగకరమని తెలిపారు. వ్యాపార సంస్థల ఏర్పాటుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.వినియోగదారులకు అందుబాటులో ఉండే ధరల్లో ఉత్పత్తులను అందించడంతో పాటు ఆకర్షణీయమైన డిస్కౌంట్లు, ఈఎంఐ సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. వ్యాపారం అభివృద్ధి చెందాలని యాజమాన్యం, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, రమేష్, రామకృష్ణ, తిమ్మప్ప, కోనంకి కృష్ణ, రామచంద్ర, సత్య ఎలక్ట్రానిక్స్ యాజమాన్యం, సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు ఎంతో ఆదర్శం

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ -త్వరలో ఎస్ఐ,కానిస్టేబుల్ పోస్టులు భర్తీ

శాంతిభద్రతలు కల్పించడంలో పోలీసుల సేవలు మరువలేనివి -శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి



అనంతపురం క్రైమ్, సెప్టెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):
పోలీసులు శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజలకు నిరంతరం రక్షణ కల్పించడంలో వారి సేవలు సమాజానికి ఎంతో ఆదర్శమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలం, జంతులూరు లోని 14వ బెటాలియన్ నందు ఏపీ ఎస్పీ, ఎస్ సి టి పి సి, 2025-26 బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమానికి మంత్రి సవితమ్మ ముఖ్యఅతిథిగా, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభు కుమార్ పుష్పగుచ్ఛాలు అందించి వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

శత్రువులతో నిరంతరం తలబడేది పోలీసు ఒక్కడే

ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత కష్టతరమైనదని, పగలు-రాత్రి, ఎండ-వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమన్నారు. సరిహద్దుల్లో ఉన్న సైనికుడు దేశ అంతర్గత శత్రువులతో నిరంతరం తలబడేది పోలీసు ఒక్కడే అన్నారు. ప్రస్తుతం 187 మంది పోలీసు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి పాసింగ్ అవుట్ పెరేడ్ లో పాల్గొనడం జరిగిందని మీరు మీ తల్లిదండ్రులు ఈ సమాజం గర్వపడేలా బాధ్యతలు నిర్వర్తించాలన్నారు.ఈ ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తుందని 2026-27 బడ్జెట్లో రూ.9,165 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. ట్రైనీ కానిస్టేబుల్ లకు ఇచ్చే స్టైఫండ్ పెంచడం జరిగిందని గతంలో రూ.4,500 ఇస్తే కూటమి ప్రభుత్వం స్టైఫండ్ ను ఏకంగా రూ.12,000 లకు పెంచడం జరిగిందన్నారు.

ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భద్రతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6,100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. కానిస్టేబుల్ నుంచి డిజిపి స్థాయి అధికారి వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు బీమా కవరేజ్ ఇస్తున్నామన్నారు. పోలీసులకు టీఏ,డీఏ మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తున్నామని ఈ నెలలోనే రెండు డిఏ లు కూడా చెల్లించడం జరిగిందన్నారు. 70, 75 ఏళ్లు నిండిన రిటైర్డ్ ఉద్యోగులు కుటుంబ పెన్షనర్లకు క్వాంటం పెన్షన్ ను పునరుద్ధరించామన్నారు. 14వ బెటాలియన్ అభివృద్ధికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం పోలీసుల గౌరవం పెంచి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు.







సామాన్య ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించాల్సిఉంది

అనంతరం శింగనమల ఎమ్మెల్యే శ్రావణి మాట్లాడుతూ తొమ్మిది నెలల కఠినమైన ఇండక్షన్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసి ప్రజలకు సేవ చేయడానికి పోలీస్ శాఖలోకి అధికారికంగా అడుగుపెడుతున్న ట్రైనీ పోలీసులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

పోలీస్ యూనిఫామ్ బాధ్యతకు, క్రమశిక్షణకు ధైర్యానికి ప్రజాసేవకు ప్రతీక అన్నారు. యూనిఫామ్ ధరించిన ప్రతి ఒక్కరూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు సామాన్య ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించాల్సిన బాధ్యతను కలిగి ఉంటారన్నారు. మీరు శిక్షణలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ సమయపాలన చట్టపరమైన అవగాహన అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాన్ని నేర్చుకున్నారని ఇకపై ఆ శిక్షణను విధుల్లో ఆచరణలో పెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు.

ఇకనుంచి మీ ప్రతి అడుగు ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాలి

ఈ రోజుల్లో మహిళలు, బాలలపై, సైబర్ నేరాలు, డ్రగ్స్ ట్రాఫిక్ సమస్యలు వంటి అనేక కొత్త సవాళ్లు పోలీస్ వ్యవస్థ ముందున్నాయని మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మీరు నిరంతరం మీ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మీ తల్లిదండ్రులకు శిక్షణ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.విధి నిర్వహణలో మానవత్వం నిజాయితీ క్రమశిక్షణ ప్రతిబింబించాలి ప్రజల భద్రత కోసం రాష్ట్ర శాంతి భద్రతల కోసం మీరు చేస్తున్న సేవలకు నా పూర్తి సహకారం, అభినందనలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ సి టి పి సి-2026 బ్యాచ్ లో శిక్షణ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభ కనపరిచిన పోలీసులకు మొమెంటోలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, డీఎస్పీ వెంకటశివారెడ్డి, ట్రైనింగ్ ఇన్‌చార్జ్ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, ట్రైనింగ్ ఆర్ఐలు నాగేంద్ర, రాము, ట్రైనింగ్ ఆర్ఎస్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, వీఐపీలు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాలే కీలకం

అత్యాధునిక పరికరాలతో మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ ప్రారంభం

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)
నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, నేరస్తులకు చట్టపరంగా శిక్షలు పడేలా చేయడంలో ఫోరెన్సిక్ ఆధారాలు కీలకంగా నిలుస్తాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరికరాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ వాహనాన్ని జిల్లా పోలీసు కార్యాలయ పరేడ్ మైదానంలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. కేసులు నమోదు చేయడమే కాకుండా నిందితులకు శిక్షలు పడేలా దర్యాప్తు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. కేసుల్లో కన్విక్షన్ రేటు పెంచేందుకు శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక ఆధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు కేటాయించిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ వాహనం ముఖ్యమైన నేర స్థలాలకు నేరుగా చేరుకుని ఆధారాలను సేకరించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. నేర స్థలంలో వేలిముద్రలను కచ్చితంగా సేకరించే పరికరాలు, కంటికి కనిపించని రక్తపు మరకలను గుర్తించే ప్రత్యేక టార్చ్‌లు, డీఎన్ఏ నమూనాల సేకరణ కిట్లు తదితర అత్యాధునిక పరికరాలు వాహనంలో అందుబాటులో ఉన్నాయని వివరించారు.







ప్రత్యక్ష సాక్షులు విచారణ సమయంలో వాంగ్మూలం మార్చిన సందర్భాల్లోనూ నేర స్థలంలో శాస్త్రీయంగా సేకరించిన ఫోరెన్సిక్ ఆధారాలు దర్యాప్తులో కీలకంగా నిలుస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. మౌఖిక, పరిస్థితుల ఆధారాలతో పాటు శాస్త్రీయ ఆధారాలను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా కేసులను మరింత పటిష్టంగా దర్యాప్తు చేయవచ్చన్నారు.ముఖ్యమైన సీన్ ఆఫ్ క్రైమ్‌ల వద్దకు మొబైల్ ఫోరెన్సిక్ వాహనం నేరుగా వెళ్లి ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం ద్వారా కేసుల సత్వర దర్యాప్తుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ వాహనాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ సేవలు నిరంతరం సమర్థవంతంగా అందేలా అవసరమైన అర్హత కలిగిన శాస్త్రీయ సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. శాస్త్రీయ దర్యాప్తును మరింత బలోపేతం చేయడం ద్వారా జిల్లాలో నేరాల దర్యాప్తు సామర్థ్యం, కన్విక్షన్ రేటు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డీఎస్పీలు వెంకటరామయ్య, రాఘవేంద్ర, దుర్గాప్రసాద్, ఉపేంద్రబాబు, వెంకటరమణ, ఎఫ్ఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకుమార్, ఫింగర్‌ప్రింట్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి, డీసీఆర్బీ సీఐ గుణశేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

డిమాండ్ చేసిన సిపిఐ నాయకులు

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ తాలూకా రుద్రవరం తహసీల్దార్ ఆఫీస్ ముందు పది రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న వీఆర్ఏల సమ్మెకు సి పి ఐ నాయకులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా సి పి ఐ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ వి ఆర్ ఏ ల దీక్ష పై ప్రభుత్వశీ మొండి వైఖరి వీడాలి. రాష్ట్రవ్యాప్తంగా దీక్ష చేస్తున్న వీఆర్ఏల సమ్మెకు ప్రభుత్వంస్పందించకపోవడం సిగ్గుచేటు అని ప్రభుత్వం వెంటనే స్పందించి వి ఆర్ ఏ ల న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏల నిరసన దీక్షలో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు.సిపిఐ నాయకులు కే భాస్కర్, బాల నరసింహులు, నాగ నరసింహుడు, సత్యనారాయణ



పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసన దీక్షను ఉద్దేశించి సిపిఐ ఆళ్లగడ్డ సి పి ఐ నాయకుడు బాల నరసింహ మాట్లాడుతూ పది రోజులుగా వీఆర్ఏలు చేస్తున్న దీక్షకు కనీస స్పందన ప్రభుత్వం నుంచి లేకపోవడం చాలా విచారకరమని. ఎన్నికల హామీలో భాగంగా డోన్ ఎన్నికల ప్రచార సభలో గౌరవ మంత్రివర్యులు లోకేష్ మేము అధికారం చేపట్టిన తక్షణమే వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని. మీ జీతాలు కూడా పెంచుతామని వాగ్దానం చేయడం జరిగింది. ఆ హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు తక్షణమే ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల జీతాలను సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని సీనియార్టీ ప్రకారం అర్హులైన వీఆర్ఏలను పదోన్నతులు కల్పించాలని గౌరవ వేతనం కాకుండా పే స్కేల్ ఆధారంగా వారికి జీతాలు పెంచి పిఎఫ్ ఇంక్రిమెంట్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఎన్నికల విధులను కూడా బహిష్కరించి వీఆర్ఏల సత్తా ఏంటో చూపిస్తార ని వీఆర్ఏలు ప్రకటించే సమ్మెకు ఉద్యమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రుద్రవరం మండల సమితి నుంచి సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

భూమా కిషోర్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణలను ఖండించిన హరికుమార్ రెడ్డి ,మార్తల విష్ణువర్ధన్ రెడ్డి ,మెట్ల భాస్కర్.

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ లోని టీ డి పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో ఆళ్లగడ్డ టీ డి పి మండల కన్వీనర్ హరీకుమార్ రెడ్డి, మర్తల విష్ణువర్ధన్ రెడ్డి, మెట్ల భాస్కర్ మాట్లాడుతూ.మా చిన్నాయన భూమా కిషోర్ రెడ్డి కి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయనకు పదవి రావడం సంతోషమే. కానీ, ఒక విషయం మాత్రం ఆయన గుర్తుంచుకోవాలి. తన సంస్థలో ఏం జరుగుతుందో తెలుసుకోలేని వ్యక్తి, రాష్ట్ర ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారు అని మార్తల విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.

చందలూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు సంజీవకుమార్ ఘటనలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ ఘటనలో ఎవరైనా తప్పు చేసి ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

ఒక దళిత యువకుడిని అన్యాయంగా ఇబ్బంది పెట్టారనే ఆరోపణలు వస్తున్నప్పుడు, వాటిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత భూమా కిషోర్ రెడ్డి పై ఉంది.సంజీవకుమార్ ఘటనలో మీ పాత్ర ఏమిటో ప్రజలకు స్పష్టం చేయండి. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయటపెట్టండి. ఆధారాలు లేకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదు.

ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతోంది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, నిర్మించిన సీసీ రోడ్లు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ఒకసారి పరిశీలించండి. భూమా కిషోర్ రెడ్డి మీకు అవకాశం ఉంటే గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోండి.

భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ పై విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలి. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజం. అయితే వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదు.మా ఎమ్మెల్యే పై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు .

సంజీవకుమార్‌కు న్యాయం జరగాలి. ఈ ఘటనలో వాస్తవాలు బయటకు రావాలి. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.



సంజీవకుమార్ కోళ్ల ఫారంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. కోళ్ల ఫారం నిర్వహణలో కంపెనీలతో ఒప్పందాలు, కోళ్ల పెంపకం, వాటి విక్రయాలు వంటి అంశాలు ఉంటాయి. ఈ వ్యవహారంలో కంపెనీలకు సంబంధించిన నిబంధనలు ఉంటాయి వాటిని తిరిగి మళ్ళీ కంపెనీలకే ఇవ్వాల్సి ఉంటుంది అలా గిట్టుబాటు కావడం లేదని సంజీవ్ కుమార్ అనే వ్యక్తి తోనే దొంగతనం చేపించి వాటిని పక్కకు అమ్ముకునేవారు ఇది కంపెనీలకు తెలియడంతో సంజీవ్ కుమార్ పై నింద వేసి ఒక దళితులపై దాడి చేసి ఆత్మహత్య చేసుకోవడానికి భూమా కిషోర్ రెడ్డి కారకులయ్యారు..

సంజీవ్ కుమార్ ఆధీనంలోనే సిసి కెమెరాలు ఉన్నాయి అవి ఉన్నాయని తెలిసి ఎలా దొంగతనం చేస్తాడు అంటే మీరే దొంగతనం చేయించి కంపెనీలకు ఈ విషయం బయటపడడంతో ఇతన్ని దొంగని చేశారు ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంచేయడమే.దొంగతనం చేసి ఉంటే మరి మీరు ముందే ఎందుకు చట్టపరమైన చర్యలు తీసుకోలేదు ఎందుకు పోలీసులకు సమాచారం ఇవ్వలేదు దీని వెనకాల మీ హస్తం ఉంది కాబట్టే కిషోర్ రెడ్డి దీన్ని మీరు బయట పెట్టలేకపోయారు.

సంజీవకుమార్ తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ఒక వీడియో విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఆ వీడియోలో తనపై ఒత్తిడి తెచ్చారని, తనకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ని కోరినట్లు సమాచారం.అలాగే, ఈ ఘటనకు సంబంధించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఏమిటో భూమా కిషోర్ రెడ్డి స్పష్టం చేయాలి. ఒక యువకుడికి జరిగిన ఘటనను రాజకీయ ఆరోపణల కోసం ఉపయోగించకుండా, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి.దళితుల పట్ల గౌరవం మాటల్లోనే కాకుండా, వారి సమస్యలకు న్యాయం చేయడంలో కనిపించాలి. ఈ ఘటనలో బాధితుడికి న్యాయం జరగడం, ఆయన కుటుంబానికి అండగా నిలవడం అత్యంత ముఖ్యం.పోలీసు శాఖకు మా విజ్ఞప్తి ఒక్కటే. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులెవరైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. సంజీవకుమార్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలి.

రాజకీయాలు వేరు, ప్రజలకు న్యాయం జరగడం వేరు. ఈ ఘటనలో వాస్తవాలు బయటకు రావాలి. బాధితుడికి న్యాయం జరగాలి. ఆధారాలు లేకుండా ఎవరిపైనా ఆరోపణలు చేయకూడదు.

సంజీవకుమార్ ఘటనలో వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. కోళ్ల ఫారంలో జరిగినట్లు చెబుతున్న దొంగతనం కేసులో సంజీవకుమార్ అనే యువకుడు తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ఒక సెల్ఫీ వీడియో విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఆ వీడియోలో తనపై ఒత్తిడి తెచ్చారని, తనకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ని కోరినట్లు సమాచారం.

అసలు ఈ ఘటనలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రమేయం ఏమిటి? ఆమెపై ఆరోపణలు చేయడానికి ఆధారాలు ఏమిటి? అనేది భూమా కిషోర్ రెడ్డి స్పష్టం చేయాలి.కోళ్ల ఫారం నిర్వహణ, కంపెనీలతో ఒప్పందాలు, కోళ్ల పెంపకం, వాటి విక్రయాలు, కంపెనీలకు తిరిగి అప్పగించే విధానం వంటి అంశాలపై పూర్తి విచారణ జరగాలి. కోళ్ల ఫారంలో ఏం జరిగింది? వైసీపీ నాయకులు కూడా ఈ ఘటనపై స్పందించాలి. ఒక దళిత యువకుడికి అన్యాయం జరిగిందనే ఆరోపణలు వచ్చినప్పుడు, బాధితుడికి న్యాయం జరిగేలా మాట్లాడాలి. ఈ ఘటనలో ఎవరి పాత్ర ఉందో విచారణ ద్వారా తేలాలి.పోలీసు శాఖకు మా విజ్ఞప్తి ఒక్కటే. సంజీవకుమార్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులెవరైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి అని టిడిపి నాయకులు కోరారు.

రైటర్డ్ హెచ్ ఎమ్ చిట్టెమ్మకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్ ఆళ్ళగడ్డ మండలం, శాంతినగరం గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ హెచ్ ఎమ్ శ్రీమతి చిట్టెమ్మ (95సం.) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ గంగుల ప్రభాకర్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి ఇందిరా ప్రభాకర్ రెడ్డి చిట్టెమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

తొమ్మిది వేల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 25 ,(రిపబ్లిక్ న్యూస్):- నులిపురుగుల నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని బండి ఆత్మకూరు మండలంలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలకు (ఎన్ డి డి) ప్రోగ్రాం ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు బండి ఆత్మకూరు వైద్యాధికారులు డాక్టర్ సవిత, డాక్టర్ భావన, నారాయణపురం వైద్యాధికారులు డాక్టర్ దినేష్ బాబు, డాక్టర్ హేమంత లు తెలిపారు. శుక్రవారం ఒక్క రోజునే బండి ఆత్మకూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సుమారు 5137 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయగ నారాయణపురం గిరిజన ఆసుపత్రి పరిధిలో ఉన్న సుమారు 4356 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. ఒకే రోజు 97శాతం మాత్రల పంపిణీ పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు. మిగిలిన పిల్లలకు అక్టోబర్ 5వ తారీఖున మాత్రలు వేయడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మైలేరి సురేఖ త్వరలో ప్రమాణ స్వీకారం

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో - జెనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య వెల్లడి

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా త్వరలో మైలేరి సురేఖ ప్రమాణ స్వీకారానికి కార్యక్రమం సిద్ధం చేస్తున్నామని ఆళ్లగడ్డ జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య తెలియజేశారు. ఆళ్లగడ్డ పట్టణం లోని ప్రభుత్వ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైలేరి మల్లయ్య మాట్లాడుతూ. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చొరవతో త్వరలో చైర్మన్, డైరెక్టర్ల జీవోజారీఅవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ,బీజేపీ పెద్దల ఆశీస్సులతో 14 నెలల క్రితమే మైలేరి సురేఖను చైర్మన్‌గా ప్రకటించారని ఈ విషయమై

నిన్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ ను వ్యక్తిగతంగా కలవడం జరిగింది. ముఖ్యంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి సంబంధించిన విషయంపై ఎమ్మెల్యే తో చర్చించడం జరిగింది.మార్కెట్ యార్డ్ చైర్మన్ విషయంలో ఎమ్మెల్యే నిర్ణయం వెనుక ఉన్న కారణాలను నేను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాను. దాంతో కొంత అపార్థం చేసుకున్నాను, అందువల్ల ఎమ్మెల్యే కి నాకు మధ్య కొంత గ్యాప్ వచ్చింది.ఎమ్మెల్యే తో మాట్లాడిన తర్వాత మీూా ఆలోచన ఏమిటో నాకు పూర్తిగా అర్థమైంది. నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలను సమతుల్యం చేయడంతో పాటు, అన్ని వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో



కొంత ఆలస్యం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు.

ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలు, అన్ని సామాజిక సమూహాలను దృష్టిలో పెట్టుకుని సమన్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని ఇప్పుడు నాకు స్పష్టంగా అర్థమైంది.అందుకే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి నా నుంచి తెలిసి తెలియక వారి మనసు గాయపరిచి ఉంటే మనస్ఫూర్తిగా క్షమాపణ కోరాను.ఎమ్మెల్యే కూడా నా మాటలను సానుకూలంగా తీసుకుని ఇకపై అందరం కలిసి పనిచేద్దామని చెప్పారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి త్వరలోనే ఒక తేదీ నిర్ణయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అందుకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఇకపై ఇలాంటి అపార్థాలు, పొరపాట్లు జరగకుండా చూసుకుంటాను. వ్యక్తిగత అభిప్రాయాల కంటే ప్రజా ప్రయోజనాలకు, నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాను.

జనసేన పార్టీ తరఫున, జనసేన నాయకులు, కార్యకర్తల తరఫున ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తో కలిసి పనిచేస్తామని స్పష్టంగా తెలియజేస్తున్నాను.ముఖ్యంగా రుద్రవరం మండలంలో బీసీ, ఓసీతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు వెళ్తాం. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.ఈరోజు నేను ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం కూడా ఇదే.మార్కెట్ యార్డ్ చైర్మన్ విషయంలో నాకు ఉన్న అపార్థం తొలగిపోయిందని, ఎమ్మెల్యే తో మాట్లాడిన తర్వాత పూర్తి స్పష్టత వచ్చిందని ప్రజలకు, మీడియా ద్వారా తెలియజేస్తున్నాను,ఇకపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వెంట నడుస్తూ, ఎమ్మెల్యే తో సమన్వయంతో పనిచేస్తూ, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని తెలియజేస్తున్నాను.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి మరోసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో జరిగిన అపార్థాలను పక్కనపెట్టి, ఇకపై అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం అని జనసేన నాయకులు, కార్యకర్తలకు కూడామైలేరి మల్లయ్య విజ్ఞప్తి చేశారు.

అనంత చతుర్దశి వ్రతం

పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల పూజలు







మంత్రాలయం, సెప్టెంబర్ 25 ప్రజా రిపబ్లిక్ న్యూస్): పవిత్ర అనంత చతుర్దశి సందర్భంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మూలరామదేవర పూజ సందర్భంగా అనంత చతుర్దశి వ్రతాన్ని ఆచరించి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, వ్రత ఆచారాలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో మఠానికి చేరుకుని స్వామీజీ దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. అనంత చతుర్దశి పూజలతో మఠ ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది.



వినాయక నిమజ్జనం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

కేసీ కెనాల్‌లో 20 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీటితో నిమజ్జన ఏర్పాట్లు మంత్రి టీజీ భరత్ గుప్త

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)

కర్నూలు నగరంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది, గణేష్ ఉత్సవ సమితులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన నిమజ్జన ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు.

కర్నూలులో సుమారు 45 ఏళ్లుగా వినాయక నిమజ్జనం ఘనంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా కేసీ కెనాల్‌కు తగినంత నీరు రాకపోవడంతో నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో విస్తృతంగా చర్చించినట్లు చెప్పారు. సుంకేసుల బ్యారేజీలో నీటి లభ్యత తక్కువగా ఉండటంతోపాటు గత రెండు దశాబ్దాలతో పోలిస్తే నీటిమట్టం అత్యల్పంగా ఉందని, అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

ఈ నేపథ్యంలో నన్నూరు టోల్‌గేట్, తడకనపల్లి, ఉల్లిందకొండ ప్రాంతాల్లోని హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల్లో నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్లు మంత్రి వివరించారు. కేసీ కెనాల్‌లో అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ ప్రాంతాల్లో అవసరమైన గోడలు నిర్మించి సుమారు 600 మీటర్ల మేర ప్రాంతాన్ని ట్యాంకు తరహాలో సిద్ధం చేసినట్లు



తెలిపారు. కర్నూలు నీటి సరఫరా కేంద్రం నుంచి శుద్ధి చేసిన నీరు, బ్యాక్‌వాటర్ తదితర మార్గాల ద్వారా సుమారు 20 లక్షల లీటర్ల నీటిని అందుబాటులోకి తెచ్చి, నిమజ్జన సమయంలో సుమారు 9 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. దీంతో భక్తులు కేసీ కెనాల్‌లో ప్రశాంతంగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకునే అవకాశం కలిగిందన్నారు. పెద్ద విగ్రహాల నిర్వాహకులు స్వచ్ఛందంగా నన్నూరు టోల్‌గేట్, ఉల్లిందకొండ, తడకనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల్లో నిమజ్జనాలు నిర్వహించుకున్నారని తెలిపారు. కర్నూలు నగరంలో సుమారు 2,500 వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం తరలివచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్ఫూర్తితో కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఏబీసీ క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్‌కు నీటి సౌకర్యం కల్పించే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి మూడు రోజుల క్రితం కర్నూలు అభివృద్ధికి కేటాయించిన రూ.143 కోట్లతో నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లలో భాగస్వాములైన కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్ శాఖ, హెచ్ఎన్ఎస్ఎస్, ఇరిగేషన్, మత్స్య, విద్యుత్, వైద్య, ఎక్సైజ్, అగ్నిమాపక, ఆర్అండ్‌బీ, ఆర్టీసీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బందితోపాటు గణేష్ ఉత్సవ సమితి, గాయత్రి గోసేవ సంస్థ ప్రతినిధులకు మంత్రి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ మంత్రి భరత్ గుప్త ఆదేశాల మేరకు కేసీ కెనాల్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల్లో నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో విగ్రహాల నిమజ్జనం విజయవంతంగా పూర్తయిందన్నారు. కేసీ కెనాల్‌లోని నీటిని శుద్ధి చేసేందుకు మంత్రి భరత్ గుప్తకు చెందిన కంపెనీ ద్వారా సుమారు రూ.8 లక్షల విలువైన హైపో ద్రావణం, ఆలం వినియోగించినట్లు వివరించారు.

హెచ్ఎన్ఎస్ఎస్ చీఫ్ ఇంజనీర్ కబీర్ మాట్లాడుతూ మంత్రి భరత్ గుప్త కృషి, అధికారుల సమన్వయంతో కెనాల్ పంప్‌హౌస్‌లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ఈ ఏర్పాట్లలో మున్సిపల్ కమిషనర్ కీలక పాత్ర పోషించారని



పేర్కొన్నారు.

ఎస్ఈ రాజన్‌బాబు మాట్లాడుతూ 2017లో డీఈగా ఉన్న సమయంలోనూ కేసీ కెనాల్‌లో ఇదే తరహాలో గోడలు నిర్మించి నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుత ప్రత్యేక పరిస్థితుల్లో తక్కువ సమయంలో అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమణమూర్తి, ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శైలేశ్వర్, ఆర్అండ్‌బీ ఇంజనీర్ సునీల్ రెడ్డి, డాక్టర్ రఘు, డీడీ ఫిషరీస్ రంగనాథ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ సుబ్బన్న, మంత్రి ఓఎస్డీ తిరుపాల్ బాబు, గణేష్ ఉత్సవ సమితి, గాయత్రి గోసేవ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/67888

మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రామిరెడ్డి ధ్వజారెడ్డి.



రైల్వే కోడూరు సెప్టెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్.



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, రైల్వే కోడూరు మండల వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు రిపబ్లిక్ న్యూస్ కు సమాచారం ఇచ్చారు,

అనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కోడూరు నియోజకవర్గంలో తీసుకోవలసిన చర్యల గురించి జగన్మోహన్ రెడ్డి తో చర్చించినట్లు ధ్వజారెడ్డి తెలిపారు, ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ నాయకులందరూ ఐకమత్యంతో కార్యకర్తలను సమన్వయ పరిచి మంచి అభ్యర్థులను నిలబెట్టి వైఎస్ఆర్సిపి సత్తా చాటాలని హితవు పలికారని తెలియజేశారు, మాజీ ముఖ్యమంత్రి ని ధ్వజారెడ్డి తోపాటు గల్ఫ్ కంట్రీ అడ్వైజర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుని శెట్టి రమేష్, వైఎస్ఆర్సిపి రైల్వే కోడూరు యువ నాయకుడు సోంబత్తిన నవీన్ తదితరులు ఆయనతో కలిశారు.

ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నా రాయికల్ శ్రీ పంచముఖ లింగేశ్వర స్వామి ఆలయం

-ఈ ఆలయానికి దాదాపు పది నుండి 20 ఎకరాల భూములు ఉండేవని అట్టి విలువైన భూములను దేవస్థానానికి చెందే విధంగా చేయాలని,

-ఆలయ అభివృద్ధికి తోడ్పడి ప్రభుత్వం మూడు కళా తోరణాలు నిర్మించాలని

-ఆలయంలో వర్షంతో మూల విరాట్లపై వర్షాము నీళ్లతో నిండుతుంది తక్షణమే మరవత్తులు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ కు భక్తుల విన్నపం



రాయికల్ మండలం సెప్టెంబర్,25(రిపబ్లిక్ న్యూస్)

చెన్నకేశవ నాద ఆలయానికి దాదాపు పది నుండి 20 ఎకరాల వరకు భూములు ఉండేవని వాటిని గ్రామ పెత్తందార్లు, దేశ్ముకులు, భూస్వాములు ఆదినా పరచుకొని అందులోని కొంత భూమిని కూడా అమ్మినట్టు తెలుస్తుంది అట్టి భూమిని స్వాధీనం చేసుకోవాలని భక్తులు కోరుతున్నారు మన సంస్కృతిని వచ్చే తరానికి అందించే విధంగా ఉండాలని 720 సంవత్సరాల పూర్వం నిర్మించిన ఆలయం నిజాం పాలలో పాలనలో దొంస చేసిన ధ్వంసం చేసిన చెక్కుచెదరక అభివృద్ధికి నోచుకోలేక గ్రామస్తులు సహకారం లేక

ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న చెన్నకేశవ నాద ఆలయం ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ తరుణంలో ఎన్నో సమస్యలతో ఉన్న ఆలయాన్ని ప్రభుత్వం ఏ ఒక్కరోజు పట్టించుకోలేదు 720 సంవత్సరాలుగా అతి పురాతన ప్రసిద్ధిగాంచిన దేవాలయాన్ని ఈ ఆలయంలో ఉన్న పంచముఖ లింగేశ్వర స్వామి కాశీలో తప్ప ప్రపంచంలో ఎక్కడా లేదని ప్రభుత్వ అధికారులు పురావస్తు శాఖ వారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా ఇట్టి ఆలయానికి ఏలాంటి నిధులు కానీ అభివృద్ధికి తోడ్పడలేదు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఏ ఒక్కరోజు కూడా ఆలయాన్ని సందర్శించిన పాపాన పోలేదు ఇప్పటికైనా సమస్యలతో ఉన్న ఆలయాన్ని అభివృద్ధి పరచాలని భక్తులు కోరుతున్నారు ముఖ్యంగా ఆలయంలో మూలవిరాట్ లపై వర్షం కురిసి ఆలయమంతా నీటితో నిండుతుంది ఈ విషయమై కరీంనగర్ పురావస్తు శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు స్వయంగా గట్టు లక్ష్మి నరసయ్య తెలుపడం జరిగింది ఇంతవరకు ఆలయాన్ని చూడటానికి కూడా రాలేదు

ఈ విషయంలో ఉన్నతాధికారులు చొరువా తీసుకొని ఆలయాన్ని వర్షం లో మూలవిరాట్ లపై పడుతున్న నీటిని ఆపడానికి మరమ్మత్తులు చేయాలని మూడు కళా తోరణాలు ఏర్పాటు చేయాలని రెండు గుడి వద్ద ఒకటి జగిత్యాల్ మెయిన్ ఎంట్రెన్స్ లో ఒకటి ఏర్పాటు చేయాలని ఆలయానికి ఆదాయం వచ్చే విధంగా చూడాలని



ఇప్పుడున్న ధర్మకర్తల మండలి ఈ విషయంలో ప్రభుత్వానికి అన్ని విషయాలు ఈ సందర్భంగా తెలిపాలని "పూజకు పనికిరాని పువ్వుల ఉండొద్దని" ఈరోజు వాడిన పువ్వులు రేపు వాడరాదు అని తెలిసి కూడా అభివృద్ధి గురించి ఆకాంక్షించాలని ఆలయంలో పారిశుద్ధ్య సిబ్బందిని ఇద్దరిని పెంచాలని అలాగే ఇద్దరు పూజారులు కావాలని ఇప్పుడు ఉన్న పూజారి ఒక్కడే ఉన్నాడు అందుకొరకై ఒక వైష్ణవ పూజారిని నియమించాలని రాయికల్ వస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్ ను భక్తులు కోరుతున్నారు

ఎన్నికల విధులకు సన్నద్ధం కావాలి..

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యం.. 'ఆపరేషన్ త్రిశూల్'ను పటిష్టంగా అమలు చేయాలి





కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)

రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌పై జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పోలీసు అధికారులతో ఆయన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేరాల నియంత్రణ కోసం 'ఆపరేషన్ త్రిశూల్' ను పటిష్టంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మహిళలపై జరిగే నేరాల నివారణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద వైట్‌లైన్లు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపి, సంబంధిత నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

60 నుంచి 90 రోజుల్లో కేసుల దర్యాప్తు పూర్తి

స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా కేసుల దర్యాప్తును వేగవంతం చేసి 60 నుంచి 90 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. కోర్టు సమన్లు, ఈ-ప్రాసిక్యూషన్ ప్రక్రియలను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నివేదికలను ఆన్‌లైన్ ద్వారా త్వరితగతిన తెప్పించుకుని కేసుల పరిష్కారానికి వినియోగించుకోవాలని తెలిపారు.



43 పోలీస్ స్టేషన్లకు ఆధునిక ఫింగర్‌ప్రింట్ పరికరాలు

నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు ఐసీజేఎస్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 43 పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక ఫింగర్‌ప్రింట్ పరికరాలను ఎస్పీ పంపిణీ చేశారు.

అరెస్టయిన నేరస్థుల వేలిముద్రలను సమగ్రంగా సేకరించి భద్రపరిచేందుకు ఒక్కో పోలీస్ స్టేషన్‌కు ఒకటి చొప్పున మొత్తం 43 ఫింగర్‌ప్రింట్ ఎన్‌రోల్‌మెంట్ డివైస్‌లు అందజేశారు. అలాగే క్షేత్రస్థాయిలో అనుమానితుల వేలిముద్రలను త్వరితగతిన పరిశీలించేందుకు ఒక్కో స్టేషన్‌కు ఆరు చొప్పున మొత్తం 258 సింగిల్ డిజిట్ ఫింగర్‌ప్రింట్ స్కానర్లు పంపిణీ చేశారు.

కంప్యూటర్లు, ఆధునిక పరికరాల సహకారంతో నేరాలను మరింత వేగంగా ఛేదించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

రౌడీషీటర్లు, సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు

సమాజంలో శాంతికి విఘాతం కలిగించే రౌడీషీటర్లు, సంఘ విద్రోహ శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఎక్స్‌టర్న్‌మెంట్ లేదా పీడీ యాక్టు ప్రయోగించాలని ఆదేశించారు. కోర్టులు జారీ చేసిన నాన్-బెయిలబుల్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని తెలిపారు.

చీటింగ్, క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ తదితర వైట్‌కాలర్ నేరాల కేసులను వేగంగా దర్యాప్తు చేసి, నిందితుల ఆస్తులను చట్టబద్ధంగా సీజ్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మిస్సింగ్ కేసుల్లో, ముఖ్యంగా మహిళలు, బాలికల అదృశ్యం కేసులను అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేయాలని తెలిపారు. ఆధార్, బ్యాంకు వివరాలు, గ్యాస్ కనెక్షన్ డేటా తదితర సాంకేతిక సమాచారాన్ని వినియోగించి అదృశ్యమైన వారిని త్వరితగతిన గుర్తించాలని ఆదేశించారు.

ఎన్నికలు, దేవరగట్టు బన్ని ఉత్సవాలపై ప్రత్యేక దృష్టి

రాబోయే ఎన్నికలు, దేవరగట్టు బన్ని ఉత్సవాల దృష్ట్యా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఇటీవల జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవాలకు కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు రాఘవేంద్ర, వెంకట్రామయ్య, వెంకటరమణ, ఉపేంద్ర బాబు, దుర్గాప్రసాద్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

వివిధ అభివృద్ధి పనుల కొరకై జువ్వాడి నర్సింగరావు కు వినతిపత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్ సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)



మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈరోజు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ జువ్వాడి నరసింగ రావును నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి రేగుంట నుండి వేంపల్లి, చిట్టాపూర్ నుండి గుండంపెల్లి రోడ్ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించాల్సిందిగా కోరారు. అదేవిధంగా చిట్టాపూర్ నుండి రాఘవపేట్ రోడ్డు అభివృద్ధి కోసం మండలంలోని నడికుడ నుండి పకీర్ కొండాపూర్ మీదుగా యామాపూర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి డబుల్ రోడ్డుగ మార్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, నడికుడ మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్ రెడ్డి, చిట్టాపూర్ నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి రాజేందర్, కాంగ్రెస్ యువ నాయకుడు నత్తి రాము, దండిక రమేష్ చిట్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లల రాజేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు అర్బన్‌లో రూ.4.11 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

సీసీ రోడ్లు, డ్రెయిన్లు, బీటీ రోడ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

కల్లూరు, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)



కల్లూరు అర్బన్ పరిధిలోని 19, 20, 21వ వార్డుల్లో రూ.4 కోట్ల 11 లక్షల 81 వేల విలువైన అభివృద్ధి పనులకు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి శుక్రవారం భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. జోహరాపురం 60 అడుగుల రోడ్డు, ఆయేషా నగర్, స్ట్రీబుల్డ్ స్కూల్ ప్రాంతం, అరుంధతినగర్, పార్థసారథినగర్ మెయిన్ రోడ్డులో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, కృష్ణ యాదవ్, చాంద్ బాషా, లక్ష్మణ్, గంగాధర్, భరత్ నాయక్, శ్రీకాంత్ తదితరులతో పాటు మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయం లో ఈ రోజు ప్రజా సమస్యల పరిస్కార వేదిక ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి పలు సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించడం జరిగింది.

ముఖ్యంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, రోడ్లు మరియు పొలాల రస్తాల గురించి వారు తమ వినతులను అందించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై ఎమ్మెల్యే స్వయంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటిని త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని వారికి మాటిచ్చారు.ఆళ్లగడ్డ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, మెరుగైన వసతులు కల్పించడమే నా ప్రధాన ధ్యేయం అని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

ఓర్వకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏపీ రైతు సంఘం డిమాండ్

ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఓర్వకల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మల్లికార్జున గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు సిపిఐ మండల కార్యదర్శి రమేష్ రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్లు మాట్లాడుతూ ఓర్వకల్ మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని అదేవిధంగా ఓర్వకల్ మండల కేంద్రంలో రైతులు వేసిన పంటలు కంది మిరప వేరుసేను గా మొక్కజొన్న పత్తి లాంటి అనేక పంట పొలాల్లో వేసిన పంటలకు వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతు పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పులు చేసి ఎలా తీర్చాలో దిక్కుతోచని పరిస్థితి రైతులకు ఏర్పడింది. రైతులను ప్రభుత్వమే తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఓర్వకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన గ్రామాల్లో ఇన్పుట్ సబ్సిడీ ద్వారా 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. పంట వేసి నష్టపోయిన పంటకు ఒక ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించాలి. రైతులకు కౌలు రైతులకు పంట రుణాలు బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు మొత్తం మాఫీ చేయాలి. కరువు ప్రభావిత గ్రామాలలో పశువులకు మేత త్రాగునీరు వసతి కల్పించాలి. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు కనీసం వేతనం రోజుకు 700 రూపాయలు ఇవ్వాలి. కరువు నివారణ చర్యల్లో భాగంగా బియ్యంతో పాటు పదహారు రకాల నిత్యవసర సరుకులు రేషన్ షాప్ ద్వారా అందించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మహబూబ్ బాషా వలి శ్రీనివాసులు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాళ్లచెరువు పల్లెలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ.

తాసిల్దార్ సిద్దేశ్వర రావు.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్.

ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువుపల్లి గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమం తాసిల్దార్ సిద్దేశ్వర రావు అధ్యక్షతన శుక్రవారం జరిగినది, కూడా చైర్మన్, రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి, రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అధికారులతో కలిసి పంపిణీ చేశారు,

ఈ సందర్భంగా రూపానంద రెడ్డి,శ్రీధర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతుల భూ హక్కులను రైతుల సమస్యలను పరిరక్షించడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడం కోసం మీభూమి మీహక్కు కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.రైతులకు భూ యాజమాన్యంపై పూర్తి భరోసా కల్పించేందుకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిద్దేశ్వర రావు, మండల రెవెన్యూ అధికారి మల్లికార్జునరెడ్డి కూటమి నేతలు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు. నూకనపల్లెలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ఓబులవారిపల్లి మండలం జీవీపురం పంచాయతీ నూకనపల్లె గ్రామంలో శుక్రవారం మీ భూమి మీ హక్కు కార్యక్రమం తాసిల్దార్ సిద్దేశ్వర అధ్యక్షతన జనసేన శాసనసభ్యులు శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూకనపల్లెలోని రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగినది, సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా ఉండేందుకు రీ సర్వే నిర్వహించి తద్వారా నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఐ మల్లికార్జునరెడ్డి వీఆర్వో శంకరయ్య వీఆర్ఏ సిగమాల నవనీత్ ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.







ప్రజాదర్బాల్లోముక్కా రూపానంద రెడ్డి వినతుల స్వీకరణ .

రైల్వే కోడూరు మండలం రాఘవ రాజా పురం గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కూడా చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి అధ్యక్షతన ప్రజా దర్బారు కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి రైతులు ప్రజలు భారీగా పాల్గొని వారి సమస్యలను వినతి పత్రాల రూపంలో పార్టీ అధ్యక్షుడు రూపానంద రెడ్డికి అందజేశారు, అంతేకాకుండా ఆయా మండలాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు మాజీ సర్పంచులు ఎంపిటీసీలు జడ్పీటీసీలు ప్రజా దర్బార్లో పాల్గొని స్థానిక సమస్యలను పార్టీ అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగినది అనంతరం తెలుగుదేశం పార్టీ కోడూరు అధ్యక్షుడు వినతులలోని ప్రజా, రైతు,సమస్యలను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేసి పరిష్కారమయ్యే సమస్యలను అక్కడకక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించడం జరిగినది, పరిష్కారం కానీ సమస్యలను ఆయా శాఖల అధికారులకు తెలియజేసి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన, గ్రామాలలోని కనీసం సౌకర్యాలు కల్పనలో అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి త్వ రితగతిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు, సమావేశంలో పాల్గొన్న రైతులు ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు ముఖారూపానంద రెడ్డి ప్రజా సమస్యల పట్ల స్పందిస్తున్న తీరుకు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.





సీతారాముల ఆలయ నిర్మాణ శంకుస్థాపన .....



పెనగలూరు మండలం తూరుపుపల్లి హరిజనవాడ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సీతారాముల ఆలయ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి ఆలయ నిర్మాణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు, దేవాదాయ శాఖ నిధులతో ఈ రామాలయాన్ని నిర్మించనున్నట్లు ఆమె తెలిపారు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ప్రజల విశ్వాసాలను అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాలు చేపట్టేలా నిరంతరం కృషి చేస్తున్నామని వరలక్ష్మి అన్నారు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు మా వంతు సహకారం ప్రాధాన్యత సేవే లక్ష్యంగా నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి అండగా నిలవాలన్నదే మా సంకల్పం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని చిన్న పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తి.

ఆళ్లగడ్డలో నమామి భారతం ప్రారంభించిన పట్టణ సీ ఐ నాగరాజారావు





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ భారతి విద్యా మందిరంలో శుక్రవారం వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నమామి భారతం కార్యక్రమాలను నిర్వహించారు. టౌన్ సిఐ నాగరాజరావ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల గౌరవాధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త టిఎంసి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యా భారతి అఖిల భారతీయ విద్యాసంస్థాన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని శిశు మందిరాలలో ఈ రోజు పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. చిన్నారులు బాల్యం నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని అయన పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు సామూహిక వందేమాతరం గానాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుండా శివకుమార్, సమితి కార్యదర్శి మురళీధర్ సభ్యులు గంగాధర్, కోశాధికారి వజ్రాలు, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలను సందర్శించిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు



అవుకు సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)

అవుకు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా గురువారం అవుకులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల, విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా సంస్థల్లో నిర్వహించే విధులు, సాంకేతిక ప్రక్రియలు, విద్యుత్ వ్యవస్థకు సంబంధించిన అంశాలను పరిశీలించి అవగాహన పొందారు.

వృత్తి విద్య ద్వారా విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం పెంపొందించడంతో పాటు భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఈ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. హేమీమా, వైస్ ప్రిన్సిపాల్ మునీంద్ర, వృత్తి విద్య ఉపాధ్యాయులు నరేంద్ర, హుస్సేన్ వలి పాల్గొన్నారు.

కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

సీపీఐ నాయకులు డిమాండ్





మంత్రాలయం, సెప్టెంబర్ 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్): కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రాలయం మండల సమితి ఆధ్వర్యంలో మంత్రాలయం, కళ్లుదేవకుంట, వగరూరు, మాలపల్లి, మాధవరం, కాచాపురం, సుగూరు, చట్నెహళ్లి, రచ్చుమర్రి గ్రామ సచివాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి ఎస్.లక్ష్మన్న నాయక్ మాట్లాడుతూ వర్షాభావంతో పత్తి, వేరుశనగ, కంది తదితర పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం, పంటల బీమా పరిహారం వెంటనే అందించాలని కోరారు. రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని, పశువులకు ఉచిత పశుగ్రాసం, రబీకి ఉచిత విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు పెంచి రోజువారీ కూలి రూ.700 చెల్లించాలని, ప్రజలకు నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని కోరారు.కార్యక్రమంలో కేశవ, సుంకన్న, ధనుష్, గాబ్రియేల్, మస్తాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన గల్లా శ్రీనివాసులు. పార్టీ తీర్థం పుచ్చుకున్న గల్లా భాను అవినాష్.

రైల్వే కోడూరు సెప్టెంబరు 25 రిపబ్లిక్ న్యూస్

ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు గల్లా శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు విలేకరులకు తెలిపారు,

అనంతరం మంగంపేటలో మూతపడ్డ మిల్లు యజమానుల సమస్యలను పరిష్కరించాలని వారికి సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు శ్రీనివాసులు తెలిపారు. మూతపడ్డ మిల్లులను తెరిపించాలని వారి సమస్యలు పరిష్కరించాలని వాటిని నమ్ముకుని జీవిస్తున్న మంగంపేట కార్మికులను ఆదుకోవాలని, చిరు వ్యాపారులకు తగిన ప్రాధాన్యతను ఇచ్చి ముగ్గు రాయిని సరఫరా చేయించెందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక మంగంపేట ప్రజలను అన్ని విధాల ఆర్థికంగా



ఇబ్బందులు లేకుండా ముగ్గురాయి వల్ల ఇబ్బందులు పడ్డ చిరు వ్యాపారులకు తగిన ప్రాధాన్యత నివ్వాలని సీఎంకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు, సీఎం సానుకూలంగా స్పందించి అన్ని విధాల మంగంపేట వాసులకు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చి సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాసులు తెలిపారు.

లిగల్లా భాను అవినాష్ ను పార్టీలోకి ఆహ్వానించిన సీఎం.....రైల్వే కోడూరు నియోజకవర్గ యువనేత గల్లా భాను అవినాష్ ను తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నట్లు గల్లా శ్రీనివాసులు తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చురుగ్గా పనిచేయాలని పనిచేసిన వారిని పార్టీ గుర్తుంచుకుంటుందని ముఖ్యమంత్రి భాను అవినాష్ కు సూచించారని ఆయన అన్నారు, పార్టీలో చేర్చుకున్నందుకు గల్లా అవినాష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసి శాయశక్తుల పార్టీ అభివృద్ధికి గెలుపుకు కృషి చేస్తానని ఆయనకు భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ పొలాన్ని పరిశీలించిన జిల్లా అధికారి

మంత్రాలయం, సెప్టెంబర్ 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్) : మంత్రాలయం మండలం చట్నేహళ్లి గ్రామంలో రైతు లక్ష్మి సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పొలాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి పరిశీలించారు. 0.70 ఎకరాల్లో మినుము, అలసంద, సజ్జ, గోరుచిక్కుడు, పెసర, బీర, దోస తదితర పంటలను సహపంటలుగా సాగు చేస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు.రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా జీవామృతం తదితర ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు సాగు చేసి రూ.20 వేల ఆదాయం పొందినట్లు రైతు లక్ష్మి వివరించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలతో తక్కువ పెట్టుబడితో పంటలు సాగు చేసి ఆదాయం పొందవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ మహమ్మద్ బాషా, ఎంఏఓ గణేష్, ఏఈఓలు, ఎంపీఈఓ బసవరాజు పాల్గొన్నారు.



వంకలో మట్టి అక్రమ తరలింపు

మంత్రాలయం, సెప్టెంబర్ 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్): మాధవరంచట్నహళ్లి గ్రామాల సరిహద్దులోని వంక నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా గ్రావెల్ (మట్టి) తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక టాటా హిటాచీ, నాలుగు లారీలతో సుమారు 500 ట్రిప్పుల మట్టిని చట్నహళ్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 173బి, 174బిలోని పొలాల్లోకి తరలించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.మట్టి తరలింపు ప్రక్రియ శుక్రవారం కూడా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంక నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు జరపడం వల్ల ప్రభుత్వ భూములు, సహజ వనరులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్రమ తవ్వకాలు, మట్టి తరలింపుపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.






మోడల్ స్కూల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

మంత్రాలయం, సెప్టెంబర్ 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్): మంత్రాలయం మండలం రాచుమర్రి మోడల్ స్కూల్‌కు చెందిన 9 నుంచి 12వ తరగతి వృత్తి విద్యా విద్యార్థులు ఎమ్మిగనూరులోని శ్రీ నీలకంఠేశ్వర ఐటీఐ కళాశాలను సందర్శించారు. పారిశ్రామిక సందర్శనలో భాగంగా గ్రా-జీమా, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ విభాగాలకు చెందిన విద్యార్థులు యంత్రాల పనితీరు, సాంకేతిక అంశాలు, ఉపాధి అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాక్టికల్ పరిజ్ఞానంతో పాటు ఇలాంటి పారిశ్రామిక సందర్శనలు విద్యార్థుల్లో అవగాహన, నైపుణ్యాలను పెంపొందిస్తాయని పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ నాయక్ తెలిపారు.



మంచాలమ్మదేవికి పంచామృతాభిషేకం

మంత్రాలయం, సెప్టెంబర్ 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్): శుక్రవారం గ్రామదేవత మంచాలమ్మకు ఆలయ అర్చకులు పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం అమ్మవారికి విశేష అలంకారం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయంలో భక్తిభావం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అర్చకులు అయ్యన్నగౌడ్, పృథ్వీరాజ్, మేఘనాథ్‌గౌడ్, కిరణ్‌కుమార్, ప్రాణేష్‌గౌడ్ పాల్గొన్నారు.



ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలి

అర్జీల పరిష్కారంలో వేగం, నాణ్యతతో పాటు అర్జీదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలి -వన్ మంత్ - వన్ కాన్డిట్యూయెన్సీ - ఫోర్ విజిట్స్‌లో కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో “వన్ మంత్ – వన్ కాన్డిట్యూయెన్సీ – ఫోర్ విజిట్స్” కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు, వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు చేరువగా పరిపాలన అందించేందుకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆళ్లగడ్డ, ఆత్మకూరు నియోజకవర్గాల్లో కార్యక్రమం పూర్తయిందని, ప్రస్తుతం నందికొట్కూరులో ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తున్నట్లు వివరించారు. ప్రజలు కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా వారి ప్రాంతంలోనే సమస్యలను పరిష్కరించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రతి అర్జీని నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించి, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.





భూ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు
జిల్లాలో అసైన్డ్, ఇనామ్, చుక్కల భూములకు సంబంధించిన సుమారు 65 వేల ఎకరాల సమస్యలకు ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ ఇనామ్ భూములను వెబ్‌ల్యాండ్‌లో ‘పట్టా’గా నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇనామ్ భూముల మార్పిడి అధికారాలు ఆర్డీఓలకు అప్పగించినందున రైతులు కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. చుక్కల భూముల సమస్యలను నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, పాత రికార్డుల కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులను ఆదేశించారు. 20 ఏళ్లకు పైగా సాగు అనుభవంలో ఉన్న అర్హత కలిగిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

ఇళ్ల స్థలాలు, పింఛన్ల అర్హతపై ప్రత్యేక పరిశీలనలి
‘హౌసింగ్ ఫర్ ఆల్’ కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాల కేటాయింపుపై అర్హులైన లబ్ధిదారులను, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి అవసరమైతే కొత్త స్థలాలను సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గతంలో 1.5 సెంట్ల స్థలం పొందిన అర్హులైన లబ్ధిదారులు నిబంధనల మేరకు పాత పట్టాను స్వచ్ఛందంగా తిరిగి ఇచ్చినట్లయితే 3 సెంట్ల స్థల కేటాయింపును పరిశీలించాలని సూచించారు. పింఛన్లు, రైస్ కార్డుల అర్హతను కుటుంబ వివరాలు, భూమి విస్తీర్ణం తదితర నిబంధనల ఆధారంగా పరిశీలించి, ఆధార్ అనుసంధానిత సిస్టమ్ ద్వారా భూమి వివరాలను ధ్రువీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ నియోజకవర్గంలో రీ-సర్వే అనంతరం తలెత్తిన సర్వే నంబర్ల పునరావృతం, సర్వీస్ ఇనామ్, ఇనామ్, ఎండోమెంట్ భూములు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దుద్యాల శ్మశాన వాటిక, పాములపాడు ఇళ్ల స్థలాల సమస్యలపై ఆర్డీఓ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సీడ్ హబ్ అభివృద్ధి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, పల్లె పండుగ-3లో సీసీ రోడ్ల నిధులను రూ.1 కోటి నుంచి రూ.1.50 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

వన్ మంత్ - ఫోర్ విజిట్స్” ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు

1)జూపాడుబంగ్లా గ్రామ పంచాయతీగా ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, గ్రామస్తులకు జారీ చేసే ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల్లో ఇప్పటికీ 80 బన్నూరు రెవెన్యూ విలేజ్‌గా నమోదవుతోందని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జూపాడుబంగ్లాను ప్రత్యేక రెవెన్యూ విలేజ్‌గా ఏర్పాటు చేసి, గ్రామానికి అవసరమైన అన్ని ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 2)జూపాడుబంగ్లా గ్రామంలో తాగునీటి సరఫరా కోసం సుమారు 40 సంవత్సరాల క్రితం రెండు కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేశారని గ్రామ ప్రజలు తెలిపారు. పైప్‌లైన్లు పాతబడిపోవడంతో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నాయని, ఒక చోట మరమ్మతులు చేపడితే మరోచోట లీకేజీ ఏర్పడుతోందని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినందున, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేసి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.
3)నందికొట్కూరు మండలం శాతనకోట గ్రామానికి చెందిన బోరెల్లి సరోజమ్మకు తన పేరు మీద గోకులం షెడ్ మంజూరు కాగా, జనవరి చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అయితే, పీఎఫ్ఎంఎస్ వెండర్ ఐడీ జనరేట్ కాకపోవడంతో ఇప్పటివరకు బిల్లు అప్‌లోడ్ చేయలేకపోయామని పేర్కొన్నారు. ఈ సమస్యపై తగిన చర్యలు తీసుకుని, తనకు రావాల్సిన బిల్లు మొత్తాన్ని చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రారంభం

పరిపాలనా కార్యకలాపాలను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)
నూతనంగా ఏర్పాటైన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా కార్యకలాపాలను సజావుగా, సమర్థవంతంగా కొనసాగించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని మండల్ రిసోర్స్ సెంటర్ భవనంలో ఏర్పాటు చేసిన నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా వ్యవస్థకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. నూతన జిల్లాకు, నూతన జిల్లా ప్రజా పరిషత్‌కు తాత్కాలిక భవనంలో పరిపాలనా కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ తొలి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమర్థవంతమైన పరిపాలన
పరిషత్ వ్యవస్థ ప్రజలు, ప్రజాప్రతినిధులతో నేరుగా అనుసంధానమై పనిచేసే కీలకమైన స్థానిక పాలనా వ్యవస్థ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వ్యవస్థను పటిష్టంగా, సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు







చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థలు గ్రామాల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ప్రజలతో చర్చించి, గ్రామసభలు, వార్డు సభల ఆమోదంతో కార్యక్రమాలను చేపడుతున్న విధంగానే జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన కూడా ప్రజల భాగస్వామ్యంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు.

జిల్లాలో సమృద్ధిగా వనరులు.. అభివృద్ధికి విస్తృత అవకాశాలు
నంద్యాల జిల్లాలో సమృద్ధిగా సహజ, మానవ వనరులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్‌కు కూడా సముచితమైన ఆదాయ వనరులు సమకూరే అవకాశం ఉందని, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ జిల్లా ప్రజా పరిషత్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నూతన జిల్లా ప్రజా పరిషత్‌కు సీఈవో, డిప్యూటీ సీఈవోలను త్వరలో నియమించే ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సీఈవో, డిప్యూటీ సీఈవోలు బాధ్యతలను కొనసాగిస్తారని చెప్పారు. ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ నుంచి 45 మంది ఉద్యోగులను నూతన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్‌కు కేటాయించినట్లు తెలిపారు. ఇకపై వారు నంద్యాల జిల్లా పరిధిలోనే విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డీఓ విశ్వనాథ్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి టీజీ భరత్ చొరవతో నలుగురికి రూ.9.34 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోంది: మంత్రి టీజీ భరత్



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కర్నూలు నగరానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.9,34,854 ఆర్థిక సహాయం మంజూరైంది. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చొరవతో మంజూరైన ఈ సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.కర్నూలు నగరంలోని అశోక్‌నగర్‌కు చెందిన మాధవికి రూ.4,00,400, పఠాన్ నవాజ్ ఖాన్‌కు రూ.2,84,734, నూరున్నిసాకు రూ.95,790, షేక్ నజ్నీన్ (చైల్డ్), సంరక్షకుడు ఎన్. మాలిక్ బాషాకు రూ.1,53,930 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. నలుగురు లబ్ధిదారులకు కలిపి రూ.9,34,854 మేర సీఎంఆర్ఎఫ్ సాయం అందింది.ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనారోగ్యం, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం అందించడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని తెలిపారు.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - ‘రాయలసీమ రైజింగ్’తో ప్రాంతీయ అభివృద్ధికి నూతన దిశ

ఉద్యాన, వ్యవసాయ, నీటిపారుదల రంగాల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)
రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల రంగాలను సమన్వయంతో అభివృద్ధి చేసి రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న “గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్” కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలో “వన్ మంత్ – ఫోర్ విజిట్స్” కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం, నందికొట్కూరు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ఎమ్మెల్యేకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రాంతంలోని వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, రహదారి తదితర రంగాల అభివృద్ధిపై సమగ్రంగా సమీక్షిస్తున్నారని తెలిపారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించేలా “రాయలసీమ రైజింగ్” కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ
రాయలసీమలో విస్తృతంగా సాగు చేస్తున్న ఉద్యాన పంటలను అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేసి రైతులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు, అధిక ఆదాయం కల్పించడమే గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. మదనపల్లెలో గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ హబ్‌ను ప్రారంభించనున్నట్లు, దీనికి “రాయలసీమ రైజింగ్” అనే నినాదాన్ని రూపొందించినట్లు చెప్పారు. రాయలసీమ అభివృద్ధి కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను సమీకరించడంతో పాటు ఉద్యాన, నీటిపారుదల, రహదారి మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

నంద్యాల జిల్లాలో ఉద్యాన సాగు విస్తరణకు ప్రణాళిక
ప్రస్తుతం నంద్యాల జిల్లాలో సుమారు 40 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాను 15 క్లస్టర్లుగా విభజించి, మూడు దశల్లో ఉద్యాన రంగ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచి, రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచేలా సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. తక్కువ ఆదాయం ఉన్న మండలాల్లో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ అధిక ఆదాయ పంటలను ప్రోత్సహించి స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

డోన్ ప్రాంతంలో ఉద్యాన పంటలకు ప్రత్యేక ప్రాధాన్యత
డోన్ ప్రాంతంలో వివిధ రకాల ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, భూమి స్వభావం ప్రతికూలంగా ఉన్నప్పటికీ రైతులు ఉద్యాన పంటల ద్వారా మంచి ఆదాయాన్ని సాధిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని రైతుల అనుభవాలను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

ప్రతి స్థాయి అధికారి భాగస్వామ్యంతోనే ‘రాయలసీమ రైజింగ్’ విజయవంతం
“రాయలసీమ రైజింగ్” కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఉద్యాన, వ్యవసాయ శాఖలు పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రైతుల పొలాల్లో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, సాగు విధానాలు, ఉద్యాన పంటల అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలను వీడియో రూపంలో చిత్రీకరించి, వాటిని సంబంధిత వేదికలకు ట్యాగ్ చేసి పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

తలసరి ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి
నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా తలసరి ఆదాయంలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి, తక్కువ తలసరి ఆదాయం ఉన్న మండలాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యాన, ఆయిల్‌పామ్ తదితర అధిక ఆదాయ పంటల ద్వారా వ్యవసాయ ఆధారిత ఆర్థిక కార్యకలాపాలను పెంచి, ఆయా మండలాల స్థూల దేశీయోత్పత్తి, తలసరి ఆదాయాన్ని పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

నందికొట్కూరు ప్రాజెక్టు డీపీఆర్ పూర్తి
నందికొట్కూరు ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టు డీపీఆర్ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో తదుపరి ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామన్నారు. “గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్” కార్యక్రమం ద్వారా రాయలసీమలోని ఉద్యాన, వ్యవసాయ రంగాలకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు రైతుల ఆదాయం పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని కలెక్టర్ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

ప్రజా రిపబ్లిక్
ప్రజా అక్షరం ప్రజల కోసం
RNI No./2023/67888

పాములపాడులో జరుగుతున్న వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.షేక్షాఅలి, ఎంపి.మద్దిలేటి

పాములపాడు సెప్టెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్ :-పాములపాడు లోని, తహసిల్దార్ కార్యాలయం దగ్గర పదవ రోజు జరుగుతున్న వీఆర్ఏ ల సమ్మె కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు & ఏఐసీసీ సభ్యులు లక్ష్మినరసింహ యాదవ్, నంది కొట్కూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తేనే నాగరాజు ల అదేశాల మేరకు మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి, నంద్యాల జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు ఎంపీ. మదిలేటి లు మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పాములపాడు మండల అధ్యక్షులు సయ్యద్. షేక్షాఅలీ మాట్లాడుతూ గ్రామ సేవకులు గత పది రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోవడం లేని కూటమి ప్రభుత్వం, గత ఎనిమిది సంవత్సరాలనుండి వారి జీతం కేవలం 10,500/-ఉంది. వీఆర్ఏ లు చాలి చాలాని తమ జీవితాలను పెరిగిన గ్యాస్, పెట్రోల్, నిత్యావసర ధరలు ఆకాశం ఉన్నాయి కానీ మాజీతం ఇంకా పెరగడం లేదు గ్రామం లో ఎవరు చని పోయిన దగ్గర నుండి పొలం కొలతలు వరకు, వీఆర్వో కు రీసర్వే, గొలుసు దగ్గర నుండి రైతుల సమస్య వరకు పని భారం పెరిగిందన్నారు.అదేవిదంగా జీతం కూడా 26000/-పెంచాలని డిఏలను ఇవ్వాలని అన్నారు . ఆ సమ్మెలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఎంపీ.మద్దిలేటి మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మద్దిలేటి మాట్లాడుతూ వీఆర్ఏల శ్రమను గుర్తించి ప్రభుత్వం వారికి తగిన న్యాయం చేయాలని గౌరవ వేతనం 10,500/- ఇవ్వటం అనేది



సిగ్గుచేటుతనమని చెప్పారు. 26 వేలకు పైనే జీతాన్ని పెంచాలని, డిఏలను ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని ప్రమోషన్లను కూడా ఇవ్వాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేశారు. ఒక రెవెన్యూ ఆఫీసర్ వచ్చినా కలెక్టర్ వచ్చిన, ఎమ్మార్వో కి అయితే ఏమి, ఏ అధికారి గ్రామంలోకి వచ్చిన పొలాలు, ఇల్లు, స్థలాలు చూపియాలన్నా సలహాదారుడిగా వీఆర్ఏ తలారులే అని గవర్నమెంట్ స్థలాలు, గవర్నమెంట్ భూములను రక్షణగా ఉండి కాపాడే వారు కూడా వీఆర్ఏ అని అన్నారు. అని గ్రామంలో ఎవరైనా చనిపోతే అధికారుల దృష్టికి తీసుకుపోవడం కూడా వీఆర్ఏ లు చేస్తారని, ఎలక్షన్ బూతుల దగ్గర కూడా వారు సేవలందిస్తారని, అలాంటి వారిని ప్రభుత్వం వెంటనే స్పందించి, జీతాలను పెంచాలని చాలీచాలని జీతంతో నిత్యవసర సరుకులు పెరిగి, చదువు, వైద్య విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడిందనీ, కావున జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఎ ఈ 10వ రోజు సమ్మెలో భాగంగా అర్ధ నగ్న ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ వీఆర్ఏ ల సంఘం పాములపాడు మండల అధ్యక్షులు సద్దల పరమేశ్వరుడు, కార్యదర్శి కె.నారాయణ, కోశాధికారి డి.మౌలాలి, ఉపాధ్యక్షులు ఆర్.చంద్రశేఖర్ నాయక్, కమిటి సభ్యులు సంగెం.చంద్రుడు, షేక్.మాబు సాహెబ్, బషీర్ అహమ్మద్, పూల రంగడు, ఎల్.వెంకటయ్య, యోగేశ్వరరావు, అహమ్మద్ హుస్సేన్, లక్ష్మీదేవి, ఆరిఫా, మౌలాలి, నారాయణ నాయక్, జన్ను సాహెబ్, నాగన్న, మధుబాబు, పుల్లయ్య, సుబ్బరాయుడు, నాగరత్నం, చంద్రశేఖర్ నాయక్, వెంకటరమణ, పి.లక్ష్మి, వెంకటయ్య, శివశంకర్, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నాయుడు, మల్లయ్య, నాగన్న, షంషీర్ భాష, పెద్ద ఈశ్వరయ్య స్వామి, పెద్ద లింగస్వామి, గోవర్ధన్, లావణ్య, పుల్లమ్మ, మూర్తుజా, లింగస్వామి, స్వామినాథం, ఎస్.బాషా, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ డా. ఏ. సిరి బాధ్యతలు స్వీకరణ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జాప్యం ఉండకూడదు

తాగునీరు, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25) జిల్లా పరిషత్ పాలకవర్గం పదవీకాలం సెప్టెంబర్ 24, 2026తో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు కర్నూలు జిల్లా పరిషత్‌కు ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పరిపాలనా కార్యకలాపాలపై కలెక్టర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలకు అవసరమైన తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

కొండారెడ్డి బురుజు వద్ద హెరిటేజ్ వాక్

చరిత్ర, సంస్కృతి, వారసత్వ పరిరక్షణపై ప్రజలకు అవగాహన





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)కర్నూలు నగర చారిత్రక వైభవం, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలు, విద్యార్థులు, యువత, పర్యాటకులకు పరిచయం చేయడంతో పాటు చారిత్రక కట్టడాల పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి తిరుమల నాయుడు మాట్లాడుతూ.. కర్నూలు నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన కొండారెడ్డి బురుజు చారిత్రక ప్రాధాన్యత కలిగిన వారసత్వ కట్టడాల్లో ఒకటని తెలిపారు. హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్న వారికి బురుజు నిర్మాణ శైలి, చారిత్రక నేపథ్యం, కర్నూలు ప్రాంత చరిత్రతో ముడిపడిన విశేషాలను వివరించారు.

కర్నూలు నగరంలోని స్థానిక చారిత్రక ప్రదేశాలపై యువతలో అవగాహన పెంపొందించడంతో పాటు కర్నూలును ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ తెలిపారు. చారిత్రక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.

మెప్మా పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడం, వారసత్వ కట్టడాల పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లా పర్యాటక శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆర్ఐఓ లాలెప్ప మాట్లాడుతూ.. “మన చరిత్ర మన వారసత్వం మన బాధ్యత” అనే సందేశంతో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో ప్రజలు, విద్యార్థులు, యువత, వివిధ శాఖల అధికారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతకు మన చరిత్ర, సంస్కృతి, వారసత్వంపై మరింత అవగాహన కలుగుతుందని తెలిపారు.అనంతరం కర్నూలు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు చారిత్రక ప్రదేశాల పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు సూచించారు.ఇదిలా ఉండగా, శనివారం ఉదయం గార్గేయపురం వద్ద ఉన్న నగరవనంలో “ప్రకృతి ఒడిలో ప్రాతఃకాలపు నడక” కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి తిరుమల నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కర్నూలు నగర చారిత్రక వారసత్వంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు స్థానిక పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ప్రజలను ప్రోత్సహించడమే లక్ష్యంగా హెరిటేజ్ వాక్ నిర్వహించినట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.ం

నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ తప్పనిసరిగా తీసుకోవాలి

పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)





నులిపురుగుల నివారణలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కర్నూలులోని ఇందిరాగాంధీ స్మారక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు, గతంలో అల్బెండజోల్ మాత్రలు తీసుకున్నప్పుడు అలర్జీ లేదా ఇతర ప్రతిచర్యలు వచ్చిన వారు, అధిక జ్వరంతో బాధపడుతున్న పిల్లలు మాత్ర తీసుకునే ముందు తప్పనిసరిగా వైద్యాధికారిని సంప్రదించి వారి సూచనల మేరకు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.నులిపురుగుల సమస్యను నివారించేందుకు డీవార్మింగ్ మాత్రలు తీసుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లలు గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోవాలని, ప్రతిరోజూ స్నానం చేయాలని, భోజనం చేసే ముందు సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అదేవిధంగా ఇళ్లలో వంట చేసే ప్రదేశాలు, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వండిన ఆహారాన్ని మూతపెట్టి భద్రపరచాలని తెలిపారు. అల్బెండజోల్ మాత్రలతో పాటు పరిశుభ్రత అలవాట్లను పాటించడం ద్వారా పిల్లలను నులిపురుగుల సమస్య నుంచి రక్షించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. కామేశ్వర ప్రసాద్, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే హెచ్ఐవీ రహిత సమాజం సాధ్యం

హెచ్ఐవీ నివారణపై విస్తృత ప్రచారం.. 5కే 'రెడ్ రన్' నిర్వహణ





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 25)

అవగాహనతోనే హెచ్ఐవీ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. హెచ్ఐవీ నివారణ, నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఎయిడ్స్ నివారణ ప్రచారంలో భాగంగా కర్నూలులోని కోల్స్ కళాశాల నుంచి నంద్యాల చెక్‌పోస్ట్ వరకు 5 కిలోమీటర్ల 'రెడ్ రన్' నిర్వహించారు. నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రన్‌లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది హెచ్ఐవీతో జీవిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 3 లక్షల మంది, జిల్లాలో సుమారు 8 వేల మంది హెచ్ఐవీతో జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. హెచ్ఐవీ నియంత్రణలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.హెచ్ఐవీ నియంత్రణలో భాగంగా 'మూడు 95' లక్ష్యాల్లో మొదటి 95లో భాగంగా ప్రజలు తమ హెచ్ఐవీ స్థితిని తెలుసుకునేలా పరీక్షల పరిధిని పెంచుతున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 91 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు వెల్లడించారు. రెండో 95లో భాగంగా హెచ్ఐవీ పాజిటివ్‌గా గుర్తించిన వారిని చికిత్స పరిధిలోకి తీసుకురావడంలో 89 శాతం సాధించామని, ప్రతి ఒక్కరినీ చికిత్స పరిధిలోకి తీసుకురావడంపై మరింత దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. మూడో 95లో భాగంగా చికిత్స పొందుతున్న వారిలో వైరల్ సప్రెషన్ 96 శాతం సాధించడం సంతృప్తికరమైన అంశమని పేర్కొన్నారు.హెచ్ఐవీతో జీవిస్తున్న వారు క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే సాధారణ జీవితాన్ని కొనసాగించవచ్చని కలెక్టర్ తెలిపారు. వైరల్ లోడ్‌ను నియంత్రించడం ద్వారా ఇతరులకు, ముఖ్యంగా తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ సంక్రమణను నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ఏడాది జిల్లాలో పిల్లల్లో కొత్తగా హెచ్ఐవీ పాజిటివ్ కేసులు నమోదు కాకపోవడం సంతోషకరమైన విషయమని తెలిపారు.జిల్లాలో ముగ్గురు గర్భిణుల్లో హెచ్ఐవీ పాజిటివ్‌గా గుర్తించామని, వారికి నిరంతర వైద్య పర్యవేక్షణ, చికిత్స అందిస్తూ వారి పిల్లలకు వైరస్ సంక్రమించకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో హెచ్ఐవీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని, నిర్ధారణ కోసం ఏడు ఐసీటీసీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి ఇతర లైంగిక సంక్రమణ వ్యాధులు, అవకాశవాద ఇన్ఫెక్షన్లు, సీడీ4 కౌంట్ తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ, ఫాలోఅప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. హైరిస్క్ గ్రూపులు ఉన్న ప్రాంతాల్లో మొబైల్ ఐసీటీసీ సేవల ద్వారా నేరుగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారిని చికిత్స పరిధిలోకి తీసుకువస్తున్నామని తెలిపారు. హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవడంలో ఎలాంటి సిగ్గు లేదా భయం అవసరం లేదని కలెక్టర్ సూచించారు. అవసరమైన యువత ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. యువత తమ విలువైన సమయాన్ని వృథా చేయకుండా చదువు, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగం, కెరీర్ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు, పెద్దలు ఇచ్చే మంచి సూచనలను పాటిస్తూ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అన్నారు.జీవితంలో ఎదురయ్యే ఆర్థిక, ఆరోగ్య, ఇతర సమస్యలను ధైర్యంగా అధిగమిస్తూ ముందుకు సాగాలని, ద్వేషం, ఈర్ష్య, ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ సానుకూల దృక్పథంతో జీవించాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రస్తుత వయస్సు, సమయం తిరిగి రావని, అందువల్ల భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'హెచ్ఐవీఎయిడ్స్ అవగాహన మారథాన్ 5కేరెడ్ రన్'లో పురుషుల విభాగంలో పి. బషీర్ మొదటి బహుమతి, కె. వెంకట భారత్ రెండో బహుమతి సాధించారు. మహిళల విభాగంలో డి. వెంకటేశ్వరి మొదటి బహుమతి, పి. రామలక్ష్మి రెండో బహుమతి సాధించారు. విజేతలకు కలెక్టర్ ట్రోఫీలు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కామేశ్వర ప్రసాద్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డా. భాస్కర్, డీఎస్‌డీఓ భూపతి రావు, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి శోభాయాత్ర



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)

ఆందోల్, గూడెం డబుల్ బెడ్‌రూం కాలనీలో బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి శోభాయాత్ర శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిన్నారులు, మహిళలు కోలాటాలతో సందడి చేయగా, భక్తులు పాల్గొని గణనాథుడిని నిమజ్జనం చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో మొదటి లడ్డూను నవీన్‌రత్న, రెండో లడ్డూను శ్రీనుశ్యామల, మూడో లడ్డూను రాధిక దక్కించుకున్నారు. లడ్డూలను దక్కించుకున్న వారిని బాల గణేష్ యూత్ సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందించారు.

కార్యక్రమంలో బాల గణేష్ యూత్ సభ్యులు పొన్నం సమర క్రాంతి, రాము, శ్రీను, గణేష్, నగేష్, మోసిన్, వాజీద్, అశోక్, యాదగిరితో పాటు పలువురు పాల్గొన్నారు.



రాయికల్ మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం పై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసం అని నిందిస్తున్న ప్రజలు.

-బిఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల విద్యుత్ సరఫరా అని ప్రజల ఆవేదన



రాయికల్ మండలం సెప్టెంబర్,25(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ, మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా అంతరాయం పై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తంమవుతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేదని, ఒక్క క్షణం కూడా కరెంటు పోయేది కాదని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు, అలాంటిది ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం రిపేర్ల పేరుతో ఉదయం నుండి సాయంత్రం వరకు గంటల తరబడి కరెంటు నిలిపివేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు

గత కొన్ని రోజులుగా రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు, కొన్నిచోట్ల సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నారు, దీంతో ఎండా వేడిమి కి చిన్నారులు వృద్ధులు గృహిణులు ఒక్క పూతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఫ్రిజ్జులు, ఫ్యాన్లు, మోటర్లు పనిచేయకపోవడంతో హోటల్లు, బట్టల దుకాణాలు, వెల్డింగ్, జిరాక్స్ సెంటర్లు వంటి చిరు వ్యాపారులు స్తంభించి వ్యాపారులు నష్టపోతున్నారు, యాసంగి సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో పగటిపూట కరెంటు లేక వ్యవసాయ మోటర్లు నడవక రైతులు పంట పొలాలకు నీరు పెట్టలేక ఆందోళన చెందుతున్నారు, పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల చదువులకు కూడా ఆటంకం కలుగుతుంది, రిపేర్లు చేయాల్సి వస్తా విడుదలవారీగా చేయకుండా ఒకేసారి గంటలకొద్దీ కరెంటు తీసివేయడం వల్ల సామాన్యుల జీవనం అస్తవ్యస్తమవుతుందని, విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు ముందస్తు సమాచారం ఇచ్చి, ఇబ్బంది లేకుండా మరమ్మత్తులు చేపట్టాలని కరెంటు కోతలపై ప్రభుత్వం పునరాలోచించాలని ప్రజలు కోరుతున్నారు.

శైవం, వైష్ణవం, సౌర సంప్రదాయాల త్రివేణి సంగమం

రాయికల్ 'గుడికోట' త్రికూటాలయం



రాయికల్ మండలం సెప్టెంబర్,25(రిపబ్లిక్ న్యూస్)


తెలంగాణ ప్రాచీన ధార్మికసాంస్కృతిక సమ్మేళనానికి, మధ్యయుగ శిల్పకళా ప్రాభవానికి నిలువుటద్దం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 'గుడికోట' త్రికూట దేవాలయమని వార్తలోకం ప్రతినిదీ గట్టు లక్ష్మి నరసయ్య తొ తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు సెప్టెంబరు 27 వ తేదీ న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని గుడికోట విశిష్టత ను ఆయన వివరించారు.ఒకే ప్రాంగణంలో శైవ, వైష్ణవ, సౌర (సూర్య) సంప్రదాయాలను సమ్మేళనం చేస్తూ నిర్మించిన ఈ ఆలయ సముదాయం, తెలంగాణ వారసత్వ పరిరక్షణ జాబితాలో ప్రముఖ స్థానాన్ని పొందిందని చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు. శ్రీ కేశవర్ధన పంచముఖ లింగేశ్వర, కేశవనాథ, సూర్యనారాయణ స్వామివార్లు కొలువైన ఈ త్రికూటాలయం కాకతీయచాళుక్య వాస్తుశైలుల కలయికగా చారిత్రక అధ్యయనాల్లో ప్రసిద్ధికెక్కింది.

'గుడికోట' విశిష్టత

ఒకే నిర్మాణ ప్రణాళికలో మూడు ప్రత్యేక గర్భగృహాలు ఉండే శైలిని "త్రికూట" లేదా "త్రికూటాచల" నిర్మాణం అంటారు. చాళుక్యుల కాలంలో బీజం పడిన ఈ నిర్మాణ సంప్రదాయాన్ని కాకతీయులు పరాకాష్టకు తీసుకెళ్లారు. ఒకప్పుడు విశాలమైన మట్టికోట ఆవరణలో ఈ దేవాలయం ఉండటం వల్ల స్థానికంగా దీనికి 'గుడికోట' అనే పేరు వచ్చింది. నేటికీ ఆలయ పరిసరాల్లో నాటి మట్టికోట ఆనవాళ్లను, చారిత్రక అవశేషాలను చూడవచ్చు.

మూడు సంప్రదాయాల సమాహారం (సన్నిధుల విశేషాలు) క్రూసిఫాం నమూనాలో నిర్మించిన ఈ త్రికూటాలయంలో ఒకే ముఖమండపం ద్వారా అనుసంధానించబడిన మూడు గర్భగృహాలు ఉన్నాయి:

పంచముఖ లింగేశ్వర స్వామి (శైవం): పశ్చిమ వైపున ఉన్న ఈ ప్రధాన సన్నిధిలో శివుడు పంచముఖ లింగేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఆలయ నిర్మాణంలో ఈ సన్నిధికి ప్రాధాన్యత ఎక్కువ. ముఖమండపం వద్ద పరివార దేవతల కోసం చిన్న ఉపసన్నిధులు కూడా ఉన్నాయి.



కేశవనాథ స్వామి (వైష్ణవం): ఉత్తరం వైపున ఉన్న గర్భగృహం శ్రీమహావిష్ణువు రూపమైన కేశవనాథునికి అంకితం చేయబడింది. ద్వారబంధాలపై వైష్ణవ ద్వారపాలకులు, చామరాలు పట్టిన పరిచారకుల సున్నితమైన రాతి శిల్పాలు పటిష్టమైన కళాత్మకతకు నిదర్శనం.

సూర్యనారాయణ స్వామి (సౌర సంప్రదాయం): తూర్పు వైపున ఉన్న గర్భగృహంలో సూర్యభగవానుడు కొలువై ఉన్నాడు. వైదిక కాలం నాటి సౌర ఆరాధనకు ప్రాధాన్యమిస్తూ ప్రత్యేక సన్నిధిని ఏర్పాటు చేయడం ఈ ఆలయ ప్రత్యేకత. ద్వారపాలకుల వద్ద పద్మ చిహ్నాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.

విశిష్ట శిల్పకళ, 'వక్రరేఖా' శిఖరాలు

కాకతీయ దేవాలయాలలో సాధారణంగా పిరమిడ్ ఆకారపు విమాన గోపురాలు కనిపిస్తాయి. కానీ రాయికల్ ఆలయ శిఖరాలు ఉత్తర భారతీయ/కళింగ శైలిని పోలిన 'వక్రరేఖా' (కర్వీలినియర్) ఆకారంలో ఉండటం వాస్తుశాస్త్రవేత్తలను విశేషంగా ఆకట్టుకుంటుంది. శిఖరాలపై అమలక అలంకరణలు ఉన్నాయి.

మండపంలోని రాతి స్తంభాలపై విష్ణువు దశావతారాలైన మత్స్య, కూర్మ, వరాహ, నరసింహాది రూపాలు అత్యంత రమణీయంగా చెక్కబడ్డాయి. పైకప్పు విభాగాలలో కమలాకృతులు, ద్వారబంధాల దిగువన చెక్కిన సున్నితమైన శిల్పాలు నాటి తెలంగాణ శిల్పుల అసమాన నైపుణ్యానికి అద్దం పడతాయి.

చారిత్రక నేపథ్యం కాల నిర్ణయం

సాధారణంగా ఈ ఆలయాన్ని క్రీ.శ. 13వ14వ శతాబ్దాల నాటి కాకతీయుల కాలానికి చెందినదిగా భావిస్తారు. స్థానిక పరిశోధనలు, ఆధారాల ప్రకారం క్రీ.శ. 1305 (శక సంవత్సరం 1227) నాటి ద్వితీయ ప్రతాపరుద్రుడి కాలానికి చెందిన ఒక దాన శాసనంలో ఈ ఆలయ ప్రస్తావన వస్తుంది.


కాకతీయుల కంటే ముందే రాయికల్ ప్రాంతం వేములవాడ చాళుక్యుల సాంస్కృతిక ప్రభావంలో ఉండేది. అందువల్ల చాళుక్యుల శిల్పరీతులు, కాకతీయుల వాస్తు వైభవం రెండూ సమ్మేళనమై ఈ త్రికూటాలయంలో ప్రతిబింబిస్తున్నాయి.

ముగింపు:ఆధ్యాత్మిక సమన్వయానికి, అరుదైన శిల్పకళా వైభవానికి సంకేతమైన రాయికల్ 'గుడికోట' త్రికూటాలయం తెలంగాణ ప్రాచీన వారసత్వానికి ప్రాణప్రతిష్టలాంటిది. ప్రభుత్వం రక్షిత కట్టడంగా గుర్తించిన ఈ చారిత్రక ఆలయాన్ని మరింతగా ప్రచారంలోకి తెచ్చి, పర్యాటక స్థలంగా, పరిశోధనా కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కేశవ యూత్ ఏర్పాటు చేసిన గణేశుని నిమజ్జనోత్సవం

ప్రత్యేక ప్రదర్శనతో దద్దరిల్లిన రాయికల్ పట్టణం


కేశవ యూత్ ఏర్పాటుచేసినా గణేష్ నిమజ్జనం ప్రదర్శనలో మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్ కౌన్సిలర్ చేసిన డ్యాన్స్ ప్రజలను విశేషంగా ఆకర్షించింది



రాయికల్ మండలం సెప్టెంబర్,25(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేశవ యూత్, మాజీ కౌన్సిలర్ ఎలిగేటి అనిల్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం ఈ గణపతి ప్రత్యేకంగా అంగడి బజారులో ప్రత్యేక ప్రదర్శనతో డీజే సౌండ్లతో భారీ ఏర్పాటు చేసి హైదరాబాదు నుండి వచ్చిన నృత్యకారులు చేసిన డ్యాన్స్ లు రాయికల్ పట్టణ ప్రజలను చాలా ఆకర్షించారు

ఈ కేశవ యూత్ ఆధ్వర్యంలో చేపట్టి ప్రతి కార్యక్రమం ఎంతో ఆనందంగా ఉంటుందని ప్రజలనుకుంటున్నారు అదే కాకుండా చిన్న పెద్ద తేడా లేకుండా సామాన్యుడి నుండి మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవీందర్ తో సహా కౌన్సిలర్లు కూడా ఎంతో ఆకర్షణీయంగా డ్యాన్సులు చేశారు కార్యక్రమం తర్వాత గణేశుని నిమజ్జనం చేయడంతో పూర్తయింది



నీట్‌లో 590 ర్యాంకు.. సాయి ప్రియకు ఘన సన్మానం


సాయిబాన్‌పేట గ్రామానికి గర్వకారణంగా నిలిచిన ప్రతిభ -సాయిప్రియ విజయంతో సాయిబాన్‌పేటలో హర్షం

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(రిపబ్లిక్ న్యూస్)

ఆందోల్ మండలం సాయిబాన్‌పేట గ్రామానికి చెందిన జ్యోతికృష్ణ గౌడ్ దంపతుల కుమార్తె సాయి ప్రియ గౌడ్ నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 590 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సాయి ప్రియను, ఆమె తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాసరీ మల్లేశం మాట్లాడుతూ.. సాధారణ కుటుంబం నుంచి వచ్చి సాయి ప్రియ సాధించిన విజయం గ్రామానికి గర్వకారణమన్నారు. వైద్యరంగంలో మరింత ఉన్నత



స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలోనే విద్యాభ్యాసం ప్రారంభించి ఉన్నత ఫలితాలు సాధించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. సాయి ప్రియ విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ, ఉపాధ్యాయులు, గ్రామస్థుల తరఫున సాయి ప్రియ గౌడ్‌కు హృదయపూర్వక అభినందనలు. తెలిపారు



రాయికల్ మూడో వార్డులో పోషక మాసం కార్యక్రమంలో

పాల్గొన్న కౌన్సిలర్ బుఖ్య రాజేష్ నాయక్





రాయికల్ మండలం సెప్టెంబర్,25(రిపబ్లిక్ న్యూస్)జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పరిధిలో మూడవ వార్డు కౌన్సిలర్ భుక్య రాకేష్ నాయక్ అధ్యక్షతన పోషక మాసం వేడుకలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా రాకేష్ నాయక్ మాట్లాడుతూ పోషకాలు శాతం ఆకుకూరలు కాయగూరలు పప్పు మినుములు ఎక్కువగా తినాలి అని ఆయన అన్నారుఈరోజు కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఎలిగేటి సుజాత గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు హాజరైనారు

రేణిగుంటలోని C S R లాడ్జిలో మహారాష్ట్ర వాసి ఆత్మహత్య కేసు నమోదు....



రేణిగుంట సెప్టెంబర్ :25(రిపబ్లిక్ న్యూస్)

రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలోని 'CSR లాడ్జి'లో మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల ప్రాథమిక వివరాల ప్రకారంమహారాష్ట్ర, సోలాపూర్ నార్త్, బుధవార్ పేట్ ప్రాంతానికి చెందిన హీరాలాల్ లాంబుర్రే (40), తండ్రి దామోదర్, తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరుగు ప్రయాణానికి రైలు లేకపోవడంతో ఈ నెల 23-09-2026 రాత్రి 7:30 గంటలకు రేణిగుంటలోని జూ= లాడ్జిలో రూమ్ నంబర్ 102 అద్దెకు తీసుకున్నారు.ఈ క్రమంలో ఈరోజు (25-09-2026) మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో లాడ్జి సిబ్బంది గది తలుపు ఎంత కొట్టినా తీయకపోవడంతో, అనుమానం వచ్చి తలుపులు తెరిచి చూడగా, సదరు వ్యక్తి గది తలుపు వెనుక ఉన్న హ్యాంగర్‌కు తువ్వాలుతో ఉరివేసుకుని విగతజీవిగా వేలాడుతూ కనిపించారు.లాడ్జి నిర్వాహకుడు ఓ. సుధాకర్ రెడ్డి ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు రేణిగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆర్థిక ఇబ్బందులు లేదా కుటుంబ కలహాలు లేదా మారియే ఇతర కారణం ల వలన గాని ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కరకంబాడి గ్రామం రాస్ ఆఫీస్ నందు సామూహిక లక్ష్మీ పూజ మహోత్సవం



రేణిగుంట సెప్టెంబర్ :25(రిపబ్లిక్ న్యూస్)

రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ యందు పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు గారి ఆధ్వర్యంలో లక్ష్మీ పూజ ఈరోజు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా సభ్యులు, మహిళలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పూజకు కావలసిన సామాగ్రి, పూలు, పండ్లు, కుంకుమార్చనకు సంబంధించి కుంకుమ, పసుపు అన్ని రాస్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి కావాల్సిన ప్రసాదాలు అందరూ కలిసి చేసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగరాజు గారు మాట్లాడుతూ సంఘాలలో పొదుపు, అప్పుల తో పాటు సామూహిక కార్యక్రమాలను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఉదయం గణపతి పూజతో ప్రారంభమై అమ్మవారి వ్రత కథలు, పాటలు, కుంకుమార్చన, మొదలైన పూజలు చేయడం జరిగింది. అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు అవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్టీలు, క్లస్టర్ లీడర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి,దీదీఎ మేనేజర్ రమేష్, కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది రామానుజులు,అన్బలగన్, స్వాతి, ఇందుమతి, జ్యోతి, నాగమణి, శంకరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి గణనాథులు

అందోల్ పెద్దచెరువులో ఘనంగా గణపతి నిమజ్జన వేడుకలు

భక్తిశ్రద్ధల మధ్య గణనాథులకు ఘన వీడ్కోలు



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)

అందోల్,పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం గణపతి నిమజ్జన కార్యక్రమంతో ముగిశాయి. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాలను మండపాల నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రలుగా అందోల్ పెద్దచెరువు వద్దకు తరలించారు.గణపతి నామస్మరణలు, డప్పు చప్పుళ్లతో శోభాయాత్రలు ఉత్సాహంగా సాగాయి. అనంతరం భక్తిశ్రద్ధలతో గణనాథుల విగ్రహాలను పెద్దచెరువులో నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. తొమ్మిది రోజుల పాటు వివిధ గణపతి మండపాల్లో ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు.చివరి రోజు నిమజ్జన వేడుకలకు చిన్నారులు, యువత, మహిళలు సహా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 'గణపతి బప్పా మోరియా', 'జై బోలో గణేష్ మహారాజ్‌కి జై' అంటూ నినాదాలు చేస్తూ భక్తులు గణనాథులకు వీడ్కోలు పలికారు. పట్టణంలో నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది